PEOPLE FOR INDIA
Lead with values...

# విలువలతో నడిపించుదాం

PEOPLE FOR INDIA
Lead with values...




# People for India

# విలువలతో నడిపించుదాం...

దయచేసి మీ అభిప్రాయాలు , సూచనలు క్రింది చిరునామాకు మెయిల్ చేయండి
peopleforindia@ymail.com.,   peopleforindia.org.

Aravind Garrepally 9000447720

***విలువలతో నడిపించుదాం.. …***



**నేటి విద్యావిధానం ఇంకా ప్రభావవంతంగా మారాలి. యువతకు మనం నేర్పాల్సింది మొక్కలు పెంచడమే కానీ తెంచిన పూలు చేతికివ్వడం కాదు.**

***- John W. Gardner***

***People for India*** సేవ సంస్థ లక్ష్యాలు:-

- యువనాయకత్వాన్ని పెంపొందించడం
- ప్రజల్లో విలువల పట్ల అవగాహన **పెంచడం**
- మౌళిక వసతుల కల్పనలో వీలైనంత సహకారం

మనలో చాలామంది పుడుతుంటారు, గిడుతుంటారు …

కానీ కొద్దిమంది మాత్రమే **ఇతరులు అనుసరించేలా**

తమ అడుగుజాడలు విడిచివెళతారు ....

**అలాంటి వారిని మరింతమందిని తయారుచేద్దాం !!** రండి!!! ....

శ్రీ సూరజ్ పబ్బతి, ***PFI*** సంస్థాపకులు



**ఈ దేశం మాకేమిచ్చిందని కాదు, దేశానికి మీరేమివ్వగలరో చెప్పండి.**

***-John F. Kennedy***



**సూరజ్ పబ్బతి**

వ్యవస్థాపక అధ్యక్షుడు.

వివిధ దేశాలను పర్యటించి, వారి సంస్కృతులు, సంప్రదాయలు చూసిన తర్వాత మానవజీవితం కోసం ఏదైనా చేయాలని నిర్ణయించుకున్నారు. దానికొరకు యూత్ లీడర్ షిప్ ప్రోగ్రాం ఎంచుకున్నారు. విలువల తో కూడిన సమాజ నిర్మాణమే ధ్యేయంగా పని చేస్తున్నారు. “ఎందరో పుడుతుంటారు, మరణిస్తుంటారు. కానీ కొద్ది మంది మాత్రమే వారి ముద్రలు సమాజం పై వేసిపోతారు. అలాంటి వారిని మరింత మందిని తయారు చేయాలి” అనేది వారి లక్ష్యం.



**అరవింద్ గర్రెపల్లి**
ఉపాధ్యక్షుడు. నిరంతర శ్రమ అంకితభావం తో PFI లక్ష్యమైన విలువలతో కూడిన సమాజం నిర్మాణంలో, ప్రభావం చూపగలిగే వ్యక్తుల తయారీకి పాటుపడుతుంటారు ఎన్నో పాఠశాలలను తిరిగి, వారికి అవసరమైన వసతులను PFI ద్వారా  కల్పిస్తుంటారు. ఇటువంటి వారు  దొరకడం PFI అదృష్టం.



**లక్ష్మి నారాయణ రగిపిండి**
కార్యదర్శి. దయాహృదయులు. వితరణశీలుర నుండి విరాళాలను సేకరించడం లోను PFI mind tree math club కార్యక్రమాలలో ముందుంటారు. తద్వారా ఇండియా లోని గ్రామీణ పాఠశాలల్లో వసతుల కల్పనకు తోడ్పడుతుంటారు.




**మనోహర జక్కుల**
యూత్ లీడర్ షిప్ ప్రోగ్రాం మైనేజర్. మేధావి, సుగుణశీలి. అంకిత భావం తో విద్యార్థులకు సాయం చేయడం లోనూ PFI కి నిధులు సమకూర్చడంలో నూ వీరి పాత్ర అసమాన్యం.



**శివ పబ్బతి**
గణిత ఉపాధ్యాయుడు. PFI లో పిన్న వయస్కుడు. చిన్న వయసులోనే గణిత విద్య గరపుతూ, ఇండియాలోని విద్యార్థులకు ఇతోధికంగా సాయం చేస్తున్నారు.



**శివ ప్రకాష్ చకిలం**

వైస్ ప్రెసిడెంట్ - ప్రొక్యూర్మెంట్ అండ్ లీగల్, USA
డైనమిక్, ఏదైనా పని యొక్క మూలాన్ని చాలా త్వరగా చేరుకోవడంలో సమర్థవంతమైనది మరియు తక్షణమే సరైన మరియు సరళమైన పరిష్కారాలతో పరిష్కరించబడుతుంది. USAలో కొనుగోలు చేయవలసిన ఏదైనా, అతను అదే సమయంలో నాణ్యమైన ఉత్పత్తులతో ఆర్థిక ఒప్పందాన్ని కనుగొంటాడు.



**రవి దేవశెట్టి**

సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, ఎక్స్పీరియన్ (ఒక బిలియన్ మంది వ్యక్తులు మరియు వ్యాపారాలపై సమాచారాన్ని సేకరించి, సమగ్రపరిచే వినియోగదారు క్రెడిట్ రిపోర్టింగ్ ఏజెన్సీ). అతను తెలంగాణలోని అన్ని పాఠశాలలకు రోబోటిక్స్ ప్రోగ్రామ్కు స్పాన్సర్.
అతను విద్య, PFI, USA వైస్ ప్రెసిడెంట్ కూడా.
అతను PFI పని చేయగల మాధ్యమాన్ని సృష్టించాడు మరియు సారూప్య లక్ష్యాలను కలిగి ఉన్న ఇతర లాభాపేక్షలేని వాటితో సహకరించాడు.
మేము సహకరించే సంస్థలు
1. స్వచ్ఛమైన
2. DNF NRI ఖమ్మం



**శీతల్ కోపర్డే**
మేనేజర్ - USAలోని పాఠశాలకు స్పాన్సర్ చేయండి
స్పాన్సర్‌లు, ప్రధానోపాధ్యాయులను కలిపి స్పాన్సర్‌ని తీసుకురావడానికి ఆమె పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఆమె ప్రోగ్రామ్‌ను మళ్లీ అమలు చేయడానికి యాంకర్‌గా ఉంది, తద్వారా పాఠశాలలు ప్రయోజనం పొందుతాయి.

**కిషోర్ యజ్ఞమూర్తి**
USAలోని స్టేట్ స్ట్రీట్‌లో వైస్ ప్రెసిడెంట్, బిజినెస్ అనలిస్ట్. అతను వెబ్‌సైట్‌ను నిర్వహిస్తాడు మరియు సంస్థ యొక్క ముఖంగా ఉంటాడు. అతని సహకారం పనిలో పరిపూర్ణత మరియు సమాజానికి ఏదైనా మంచి చేయాలనే అభిరుచితో వస్తుంది. అతను సంస్థ యొక్క మిషన్‌తో బాగా ప్రావీణ్యం కలిగి ఉన్నాడు, దూరదృష్టి గలవాడు మరియు 10 సంవత్సరాల తర్వాత ఓరగనైజేషన్ కోసం ఎక్కడ వెతకాలో తెలుసు





## పార్వతి రొంగలి

మేనేజర్ - రోబోటిక్స్, USA ఆమె రోబోటిక్స్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తుంది, ఇది పాఠశాలల అంతటా నిర్వహించబడుతున్న కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. చాలా కష్టపడి పనిచేసే మరియు పదార్థాన్ని కలిగి ఉన్న స్త్రీ, ఆమె లక్ష్యాన్ని సాధించడంలో తనను తాను నిరూపించుకుంటుంది



## హిమ బిందు పబ్బతి

పియానో టీచర్ నిధుల సమీకరణ, కోశాధికారి మరియు రోబోటిక్స్ మేనేజర్, USA  వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వారానికి ఐదు రోజులు పనిచేస్తున్నారు. స్త్రీ అయిన ఆమె గృహిణి కూడా అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. వారమంతా బిజీగా ఉన్నప్పటికీ, శ్రీమతి పబ్బతి USAలో పియానో తరగతులు నిర్వహించడంలో వారాంతాల్లో తన విలువైన సమయాన్ని వెచ్చిస్తారు. ఆమె తన ప్రతిభను వారితో పంచుకోవడం ద్వారా పిల్లలకు నిరంతరం స్ఫూర్తినిస్తుంది. పీఎఫ్ఐ ఆవిర్భావం నుంచి ఆమెకు గొప్ప మద్దతు ఉంది.

ఆమె సంస్థకు కోశాధికారిగా కూడా ఉన్నారు, వివిధ నిధుల సమీకరణదారుల నుండి మరియు దాతల నుండి నిధులను స్వీకరించడానికి ఖాతాలను చూసుకుంటారు.

ఆమె పార్వతితో పాటు రోబోటిక్స్ ప్రోగ్రామ్‌ను కూడా నిర్వహిస్తోంది. ప్రోగ్రామ్ పట్ల ఆమె అంకితభావం ప్రశంసనీయం మరియు కృషి కార్యక్రమాన్ని వివిధ స్థాయికి

తీసుకెళ్లింది.

PEOPLE FOR INDIA
Lead with values...



**సందీప్ రామ్నాని**
గణిత ఉపాధ్యాయుడు, నిధుల సమీకరణ, USA
విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దగల ప్రతిభావంతుడైన ఉపాధ్యాయుడు. ఆయనలాంటి ఉపాధ్యాయుడు ఉండడం, సమాజం కోసం పాటుపడడం పీఎఫ్ఐ అదృష్టమన్నారు. సబ్జెక్టుకు సంబంధించిన వివరాలతో బోధించడంలో అతని పరిపూర్ణత గణిత క్లబ్‌ను తదుపరి స్థాయికి తీసుకువెళుతుంది.




**సునీతా రాంనాని**

వయోలిన్ టీచర్, నిధుల సమీకరణ, USA.
సంగీతం శాశ్వతమైనది మరియు మనల్ని మనం వ్యక్తీకరించుకోవడానికి ఒక మార్గం, ఆమె PFI స్వర్ మ్యూజిక్ అకాడమీలో భాగంగా వయోలిన్ బోధించడం ద్వారా సంగీత కార్యక్రమానికి టోపీని జోడించింది.

## ❖విషయసూచిక


| క్రమసంఖ్య | అధ్యాయము | పేజీ నెంబరు |
|---|---|---|
| 1 | ముందుమాట | |
| 2 | త్రైమాసికం వారీ నిర్వహించాల్సినవి | |

| | | |
|---|---|---|
| 3 | ప్రభావశీలురైననాయకులు | |
| | 3.1 సర్దార్ వల్లభాయ్ పటేల్ | |
| | 3.2 అబ్రహంలింకన్ | |
| | 3.3 *APJ* అబ్దుల్ కలాం | |
| 4 | ఉపన్యాసము ఒకఅవసరమైన కళ | |
| 5 | గైడ్ టీచర్ బోధించవలసిన పాఠాలు | |
| | 5.1 ఐస్ బ్రేకర్ | |
| | 5.2 ఉపన్యాసాన్ని క్రమపద్ధతిలో ఎలా సిద్ధం చేసుకోవాలి? | |
| **6** | గెస్ట్ లెక్చర్స్ | |
| **7** | గెస్ట్ లెక్చర్ కు ఆహ్వానపత్రం నమూనా | |
| 8. | విలువలు | |
| 9. | సామాజిక సేవా కార్యక్రమాలు | |
| 10 | సామాజికనైపుణ్యాలు | |
| 11 | తల్లిదండ్రుల అనుమతిపత్రము | |
| 12 | నిధులసమీకరణ | |
| 13 | ప్రగతిపత్రము | |
| 14 | *SPEECH TOPIC SUGGESTIONS* | |



# 1. ముందుమాట

ఈ పుస్తకం విద్యార్థుల్లో, యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి క్రింది అంశాల పై అవగాహన కల్పిస్తుంది.

- ప్రభావశీలురైన నాయకుల జీవిత చరిత్రలు
- ఉత్తమ నాయకుల లక్షణాలు
- ప్రభావవంతమైన ప్రసంగాలు ఇవ్వడం
- విలువలను పాటించుట

ఇంకా యువతకు ఈ క్రింది అంశాల దిశగా ప్రేరణ కలిగిస్తుంది

- సమాజం గురించి ఆలోచన
- సమాజానికి తిరిగి ఇవ్వడం
- వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహించుట ద్వారా సమాజానికి చేయూత
- ప్రయోజనకర కార్యక్రమాల కొరకు నిధుల సమీకరణ
- సమాజంలో విజయం సాధించిన వ్యక్తుల ప్రసంగాల ద్వారా స్ఫూర్తి పొందుట

ఈ కార్యక్రమాలను పాఠశాలలో అమలుచేయుటకు ఇద్దరు ఉపాధ్యాయుల సహకారం అవసరం.
ఒకరు గైడ్ టీచర్(GT) గాను, మరొకరు పబ్లిక్ రిలేషన్ టీచర్(PRT) గాను వ్యవహరిస్తారు.

| గైడ్ టీచర్ | పబ్లిక్ రిలేషన్స్ టీచర్ |
|---|---|

| | |
|---|---|
| ● ఈ పుస్తకంలోని విషయాలను అభ్యాసకులకు (విద్యార్ధులకు, యువతకు) బోధించుట .<br>● ఉపన్యాస కళను బోధించుట.<br>● అభ్యాసకుల ప్రగతిని  దశలవారీ గా నమోదు చేయుట.<br>● PFI నుండి అందిన సమాచారాన్ని తెలియుజేయుట<br>● అభ్యాసకులు సాధించిన విజయాలను పరస్పరం చర్చించుకునే  ఏర్పాటు. | ● సమాజంలో ఆదర్శంగా నిలిచిన వ్యక్తులను ఆహ్వానించి వారిచే ప్రసంగాలను ఏర్పాటు చేయుట.<br>● సామాజిక కార్యక్రమాల ఏర్పాటు<br>● PFI వారికి ప్రగతినివేదికలు సమర్పించుట |

బోధనాంశాలు:  సంవత్సరానికి

- ప్రతివిద్యార్థి మూడు ఉపన్యాసాలు ఇవ్వగలగడం.
- దాతల  సహాయంతో నాలుగు  సార్లు సామాజిక కార్యక్రమాల నిర్వహణ
- మూడు అతిధి ప్రసంగాలు
- ఒకసారి నిధుల సమీకరణ కార్యక్రమం చేపట్టుట
- కనీసం మూడు విలువల పట్ల అవగాహన  కల్పించి, అనుసరించేలా చేయడం.

## 2.  త్రైమాసికం వారీ నిర్వహించు కార్యక్రమాలు , ఉపాధ్యాయులకు సూచనలు

| త్రైమాసికం | నిర్వహించవలసినవి |
|---|---|
| మొదటి | ● ఇద్దరు నాయకుల గురించి<br>● ఒక గెస్ట్ లెక్చర్<br>● విద్యార్థులచే  ఉపన్యాసాలు<br>● ఒక సామాజిక కార్యక్రమం |
| రెండవ | ● నాయకత్వ లక్షణాలు<br>● ఒక  నాయకుని  గురించి<br>● విద్యార్థులచే  ఉపన్యాసాలు<br>● ఒక సామాజిక కార్యక్రమం<br>● ఒక గెస్ట్ లెక్చర్ |
| మూడవ | ● ఇద్దరు నాయకుల గురించి<br>● విద్యార్థులచే  ఉపన్యాసాలు<br>● ఒక సామాజిక కార్యక్రమం<br>● నిధుల సమీకరణ కార్యక్రమం<br>● ఒక గెస్ట్ లెక్చర్ |
| నాలుగవ | ● ఒక సామాజిక కార్యక్రమం |

**తరగతుల షెడ్యూలు :**

| తరగతి/ నిర్వహించువారు | విషయాంశం | వివరణ |
|---|---|---|
| | మొదటి త్రైమాసికం | |
| 1వ  / GT | సర్దార్ వల్లభాయి పటేల్<br>& అబ్రహంలింకన్ గురించి | గొప్పనాయకుల జీవిత చరిత్రను మరియు వారిలోని ఉత్తమ లక్షణాలను బోధించి యువతలో స్ఫూర్తి నింపుట |

| | | |
|---|---|---|
| 2 వ / GT | 1 వ ఉపన్యాసం "ఐస్ బ్రేకర్" | 1. ఐస్ బ్రేకర్ పాఠం "మీ గురించి"<br>2. పాఠం యుక్క సారాంశాన్ని వివరించుట<br>3. వర్క్ షీట్ పంపిణి –<br>ఐస్ బ్రేకర్ కొరకు ఉపన్యాసముల తయారీ |
| 3 వ / GT | కనీసం 3 ఉపన్యాసముల కొరకు ప్రణాళిక | 1. గైడ్ టీచర్ ప్రతిస్పందనలతో మూల్యాంకన పత్రాల తయారీ<br>2. విద్యార్థులకు పంపిణి<br>3. రిజిష్టర్ నిర్వహణ ( 10 మార్కులకు) |
| 4 వ / PRT | గెస్ట్ లెక్చర్ | 1. అతిధి ఉపన్యాసకుని పాఠశాలకు ఆహ్వానించుట<br>2. విద్యార్థులకు స్పూర్తి నివ్వాయవలసిన అంశాలతో అతిధి ఉపన్యాసాకునికి వర్క్ షీట్ పంపిణీ . |
| 5 వ / GT | కనీసం 3 ఉపన్యాసముల కొరకు ప్రణాళిక | 1. గైడ్ టీచర్ ప్రతిస్పందనలతో మూల్యాంకన పత్రాలు తయారీ<br>2. విద్యార్థులకు పంపిణి<br>3. రిజిస్టర్ నిర్వహణ (10 మార్కులకు). |
| 6 వ / PRT | సామాజిక కార్యక్రమం | ఈ పుస్తకం లో సూచించిన ఏదైనా ఒక సామాజిక కార్యక్రమ నిర్వహణ . |
| 7 వ / GT | అబ్దుల్ కలాం గురించి<br>మరొక నాయకుని గురించి | గొప్పనాయకుల చరిత్ర ను మరియు వారి యొక్క వ్యక్తిత్వ లక్షణాలను వివరించుట ద్వారా యువత లో స్పూర్తి నింపుట |
| 8 వ / GT | కనీసం 3 ఉపన్యాసముల కొరకు ప్రణాళిక | 1. గైడ్ టీచర్ ప్రతిస్పందనలతో మూల్యాంకన పత్రాలుతయారీ<br>2. విద్యార్థులకు పంపిణి చేయుట<br>3. రిజిస్టర్ నిర్వహణ (10 మార్కులకు).. |
| 9 వ / GT | విలువలను బోధించుట –<br>అమ్మకం పన్ను చెల్లించుట | 1. సేల్స్ టాక్స్ యొక్క ప్రాముఖ్యత ను తెలియజేయడం<br>2. ఇది తిరిగి పౌరులకు ఏ విధంగా ఉపయోగపడుతుందో తెలియజేయడం<br>3. చేయవలసినవి మరియు చేయకూడనివి బోధించుట. |
| 10 వ / GT | కనీసం 3 ఉపన్యాసములకై ప్రణాళిక | 1. గైడ్ టీచర్ ప్రతిస్పందనలతో మూల్యాంకన పత్రాలు తయారీ<br>2. విద్యార్థులకు పంపిణి<br>3. రిజిస్టర్ నిర్వహణ (10 మార్కులకు). |

# 3.ప్రభావశీలురైన నాయకులు

సమాజంపై తమ ముద్ర వేసిన మహానుభావులు ఎందరో. వారి నాయకత్వ ప్రతిభతో తాము పుట్టిన దేశానికి, తాము పెరిగిన సమాజానికి శక్తికి మించి ఇచ్చి ఆదర్శప్రాయులుగా నిలిచారు. వారి త్యాగాల ఫలితమే నేటి మన జీవితం. అటువంటి వారిలో కొందరిగురించి ఈ అధ్యాయంలో తెలుసుకుందాం.

## 3.1 సర్దార్ వల్లభాయ్ పటేల్
**(October 31, 1875 – December 15, 1950)**

'భారతీయ ఉక్కుమనిషి' సర్దార్ వల్లబాయ్ పటేల్ అక్టోబర్ 31, 1875 న గుజరాత్ లోని, ఖేదా District నడియాద్ అనే గ్రామంలో జన్మించారు. అతని తండ్రి జవేర్ భాయ్ పటేల్, తల్లి లుద్బ సామాన్య రైతు కుటుంబానికి చెందినవారు. వల్లభాయి పటేల్ బాల్యం నుండి కష్టజీవి. ఆయన ఒక పక్క N.K హైస్కూల్ లో చదువుకుంటూనే, మరో పక్క తండ్రి కి వ్యవసాయ పనుల్లో సాయం చేసేవారు. చదువులో పటేల్ చాలా చురుకైన విద్యార్థి. పేదరికంలో ఉన్నప్పటికీ తల్లిదండ్రులు , పటేల్ ను ఉన్నత చదువులకు పంపించాలనుకున్నారు. కానీ కుటుంబ పరిస్థితులు తెలిసిన పటేల్ దాన్ని

తిరస్కరించాడు.  తదుపరి మూడు సంవత్సరాలు ఇంటిదగ్గరే ఉంటూ ఎంతో కష్టపడి డిస్ట్రిక్ట్ లీడర్ ఎగ్జామినేషన్ ను మంచి మార్కులతో పాసయ్యాడు. చారిత్రక నాయకుడు వల్లబాయ్ పటేల్ జీవితగాధ మనకు కన్నీరు తెప్పిస్తుంది. ఈ కన్నీటిలో చాలా వరకు భారతీయుల ప్రయోజనం కోసం చేసిన కృషికి వచ్చే ఆనందభాష్పాలయితే, కొంత కన్నీరు అతని కష్టాలు, త్యాగాలు విని వచ్చే కన్నీరు. పటేల్ తన స్వయం కృషిని నమ్ముకున్న వ్యక్తి. అతని గోధ్రా అనే ప్రదేశంలో న్యాయవాది వృత్తిని



ఆరంభించారు. త్వరలోనే గొప్ప న్యాయవాదిగా పేరు తెచ్చుకున్నారు . 1904 లో జబేరాబా ను వివాహమాడారు. వారికి కూతురు మణిబెన్, తరువాత 1905 కుమారుడు దయా జన్మించారు.

పటేల్ తన సోదరుడు విత్తభాయ్ ని న్యాయవిద్యలో ఉన్నత చదువుకై ఇంగ్లాండ్ పంపించారు. 1908 లో విత్తభాయ్ భారత్ కు తిరిగివచ్చి బొంబాయిలో బారిస్టర్ గా వృత్తిని_ఆరంభించారు. 1909 లో పటేల్ భార్యకు అస్వస్థత కు గురి కావడంతో బొంబాయిలో వైద్యం ఇప్పించసాగారు. వల్లబాయ్ ఒక ముఖ్యమైన కేసు పని మీద వెళ్ళినప్పుడే అతని భార్య తీవ్ర అస్వస్థత తొ మరణించారు. పటేల్ దిగ్భ్రాంతికి గురయినారు. పిల్లలను బొంబాయిలోని సెయింట్ మేరిస్ పాఠశాలలో చేర్పించి, పటేల్ ఇంగ్లాండ్ వెళ్ళారు. 1913 లో బారిష్టరు పరీక్ష పాసయి ఇండియాకు తిరిగివచ్చారు.

అదేసమయంలో భారతదేశంలో స్వదేశీ ఉద్యమం పతాకస్థాయిలో ఉంది. అహ్మదాబాద్ లో గాంధీజీ ప్రసంగం విన్న పటేల్ ఎంతో ఉత్తేజితుడై స్వాతంత్రోద్యమంలో చురుకుగా పాల్గొనడం ఆరంభించారు. బ్రిటిష్ వారి దుశ్చర్యలు రోజురోజు కి మితిమీరసాగాయి. బ్రిటిష్ ప్రభుత్వం రైతుల పొలాలను తమ స్వాధీనం లోకి వచ్చేలా చట్టాలను రూపొందించింది. వల్లబాయ్ పటేల్ రైతులందరినీ ఐక్యంచేసి బ్రిటిష్ చట్టాలని సవరించేలా వత్తిడి తీసుకువచ్చారు. ఈ విజయం తొ అయన సర్దార్ గా పేరు గాంచారు. మహాత్మా గాంధీ నాయకత్వం లో 1942 లో జరిగిన క్విట్ఇండియా ఉద్యమంలో పటేల్ ప్రముఖ పాత్ర పోషించారు. ఇతర నాయకులతో పాటు పటేల్ ను కూడా అరెస్ట్ చేసి అహ్మద్ నగర్ జైలుకు పంపారు. భారతదేశంలో బ్రిటిష్ వారి దోపిడీకి తోడు , ఇతర స్వదేశీ సంస్థానాల పాలకులు కూడా ప్రజాధనాన్ని వారి విలాసాలకు విచ్చలవిడిగా ఖర్చు చేసేవారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ దీన్ని వ్యతిరేకించారు.

స్వాతంత్ర్యనంతరం స్వదేశీ సంస్థానాలను భారతయూనియన్ లో విలీనం చేయడంలో ముఖ్యపాత్రవహించారు. హైదరాబాద్ లో నిజాం సంస్థానం మరియు జునాగడ్ సంస్థానం విలీనం లో ఎదురైన సమస్యల్ని సమర్ధవంతంగా పరిష్కరించారు. భారతదేశ ఐక్యత కొరకు సర్దార్ పటేల్ చూపిన అవిశ్రాంత పోరాట పటిమ, తిరుగులేని సంకల్పం వల్ల అయనకి “ఉక్కుమనిషి” అనేబిరుదు వచ్చింది. భారత దేశం లాంటి చిన్న చిన్న రాజ్యాలతో కూడిన భూభాగాన్ని ఎటువంటి రక్తపాతం లేకుండా ఏకం చేయడంతో ఆయన ప్రపంచ ప్రఖ్యాతిగాంచారు.

స్వతంత్ర భారత అభివృద్ధి కోసం ఎంతో ఉత్సాహంగా ముందుకు సాగుతున్న పటేల్ కు గాంధీజీ మరణం అశనిపాతం అయింది. వల్లబాయ్ పటేల్ కు గాంధీజీ తొ ఎంతో అనుబంధం ఉంది పటేల్ గాంధీని తన సోదరునిగా, గురువుగా భావించేవారు. గాంధీ కూడా ప్రతి పనిలో పటేల్ ను ఎంతగానో ప్రోత్సహిస్తూ ఉండేవారు. డిసెంబర్ 15, 1950 న వల్లబాయ్ పటేల్ గుండెపోటుతో మరణించారు. అతని మరణానికి ప్రపంచ దేశాలు సంతాపం ప్రకటించాయి. భారత జాతి మొత్తం దుఃఖ సాగరంలో మునిగిపోయింది. జాతి మొత్తం ఆయనకు అశ్రునివాళులు అర్పించింది. భారత దేశం 1991 లో తన ముద్దుబిడ్డ సర్దార్ వల్లభాయ్ పటేల్ కు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించింది.

నిరుపేద రైతు కుటుంబానికి చెందిన వల్లబాయ్ పటేల్ కు ఎటువంటి కష్టాలనైనా ఎదుర్కొనే సమర్ధత, ధైర్యం, ఉక్కు సంకల్పం చిన్నతనం నుండే అలవడ్డాయ్. ఆయన తల్లిదండ్రులు ఇంట్లో పెద్దవారైన సోమ, నర్సి లను పట్టించుకున్నంతగా నడిమి వాడైన వల్లభాయ్ పటేల్ని పట్టించుకునే వారు కాదు. అలాగే చిన్నవాడైన కాశి, ఏకైక కుమార్తె దహీబా మీదనే అనురాగం ఎక్కువగా ఉండేవి. ఇంట్లో నడిమి సంతానంగా ఉన్న వల్లభాయ్ కు బట్టలు, పిండివంటలు పంచేటప్పుడు కూడా చివరగా అందేవి. చిన్నతనం నుండే పాఠశాలలో, తర్వాత కాలంలో న్యాయవాదిగా వివిధ రకాల మనస్తత్వాలు కలిగిన వ్యక్తులను దగ్గరగా పరిశీలించడం వలన కూడా వల్లభాయ్ కు మానసిక, శారీరక దృఢత్వం అలవడింది. తనెంత కఠినమైన క్లిష్టసమస్యల్లో ఉన్నా, ప్రజల సంతోషం కోసం, వారి మొహాల్లో చిరునవ్వుకోసం కృషిచేసేవాడు. అదేవిధంగా ఇతరుల కోసం తనకు అర్హమైన దాన్ని కూడా వదులుకోవడానికి వెనుకాడే వాడుకాదు. ఆయన సోదరుడు వితల్, పటేల్ కు తన బదులు లండన్ వెళ్లి చదువుకునే అవకాశాన్ని ఇవ్వడంలోను, భారత మొదటి ప్రధాని కావడానికి అన్ని అర్హతలున్నా, గాంధీజీ అభీష్టం మేరకు ఆ అవకాశాన్ని నెహ్రూకు కల్పించడం లోనూ అతని నిస్వార్ధ త్యాగనిరతి మనం గమనించవచ్చు. ఈ

ఉక్కుమనిషి ముందు రాజులు, మహారాజులు కూడా ఎంతో వినయవిధేయతలతో భయభక్తులతో ఉండేవారు. వల్లభాయి పటేల్ కుమార్తె, కుమారుడు ఇరువురు పటేల్ మరణానికి ముందు తర్వాత కూడా చాలా సామాన్య జీవితాన్ని గడిపారు.

సర్దార్ వల్లభాయి పటేల్ గారు ధృడమైన వ్యక్తిత్వం, చురుకైన బుద్ధి, కార్యనిర్వాహక దక్షత, తన పూర్తి శక్తిసామర్ధ్యాలను గాంధీజీ నాయకత్వంలో భారత స్వాతంత్ర్య సముపార్జనకు, స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఏకం చేయడానికి ఉపయోగించారు. భారత్ ను రాజకీయ, ఆర్ధిక శక్తిగా ఉన్నతస్థాయిలో ఉంచేందుకు, తనదేశ ప్రజల ఉన్నతికి అహర్నిశలు చేసిన కృషి మనల్ని కదిలిస్తుంది. అతని ఉక్కులాంటి దృఢమైన వ్యక్తిత్వం వెనుక ఉన్న సున్నితమైన మనస్సు, తోటివారి పట్ల దయ, భగవంతుని సంకల్పం మీద ఉన్న నమ్మకం మనల్ని మరింత కదిలిస్తుంది. (సర్దార్ వల్లభాయి పటేల్, తన జీవితం లో




వివిధ దశల్లో బలహీనులకై పోరాడే నాయకుడిగా, న్యాయవాది గా ఉఛ్చస్తితిలో ఉన్నప్పుడు న్యాయవాద వృత్తిని త్యజించడంలోని తెగువ, స్వాతంత్ర్య సమరంలో ఒక సైనికునిలోని క్రమశిక్షణ, ఉద్యమంలో నాయకుని గా వ్యూహాల అమలు, దేశభక్తుని గా ధృడత్వం, దూరదృష్టి గల రాజనీతిజ్ఞుడు గా తన వ్యక్తిత్వాన్ని చాటారు. దేశం క్లిష్టసమయాల్లో, పరిస్థితులు దిగజారుతున్నప్పుడు మనకు భారతదేశం యొక్క, భారతీయుల యొక్క శక్తిసామర్ధ్యాలను సర్దార్ వల్లభాయి పటేల్ జీవితం గుర్తుచేస్తుంది. మనం వివిధ సందర్భాలలో పటేల్ ను గుర్తు చేసుకుని కృతజ్ఞతలు అర్పించడం ఎంతో ముదావహం..

## 3.2 అబ్రహామ్ లింకన్ (February 12, 1809 -- April 15, 1865)

అబ్రహాం లింకన్ అమెరికా సంయుక్త రాష్ట్రాలకు 16వ అధ్యక్షుడుగా పనిచేసారు. అంతర్యుద్ధ సమయంలో అమెరికాను, బానిసల విముక్తికి, వారి హక్కులను, స్వేచ్ఛను కాపాడటానికి శ్రమించారు.

### జీవితసంగ్రహం:

అబ్రహాం లింకన్ అమెరికా దేశపు గొప్పనాయకులలో ఒకరిగా ఖ్యాతిగాంచడానికి కారణం సమస్త అమెరికన్ పౌరుల మీద అతని బలమైన ప్రభావం మరియు అతని అసాధారణ ప్రతిభ. అతి సామాన్యమైన స్థాయి నుండి ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశాధిపతి గా పీఠాన్ని అధిరోహించిన అతని జీవిత చరిత్ర స్ఫూర్తి దాయకం. కానీ దేశం ముందున్న అతి పెద్ద సవాలుని ఎదుర్కొనే సమయంలో అతని హఠాన్మరణం విషాదకరం. లింకన్ లోని మానవీయ కోణం, బానిసలను విముక్తి చేయటం లో ఆయన పాత్ర చారిత్రాత్మకం, చిరస్మరణీయం. లింకన్ కి ప్రజాస్వామ్యం పట్ల ఉన్న పరిపూర్ణ అవగాహనా,

బలమైన నమ్మకం మరియు ఆయన కార్యాచరణ నిర్ణయాలు మిగిలిన దేశాలకు ఆదర్శా, ఆచరణీయం.

**బాల్యం:**

అబ్రహాం లింకన్ అమెరికా దేశంలోని కెంటకి రాష్ట్రంలో Feb 12, 1809 లో థామస్ లింకన్, నాన్సీహాంక్ లింకన్ దంపతులకు జన్మించారు థామస్ మధ్యతరగతికి చెందిన వాడైనప్పటికీ తన దృఢమైన స్వభావంతో సమాజంలో గౌరవ ప్రదమైన వ్యక్తిగా స్థానం సంపాదించాడు. థామస్ దంపతులకు ముగ్గురు సంతానం. అబ్రహాం లింకన్ యుక్క అక్క, తమ్ముడు ఇద్దరూ చిన్న వయసులోనే మరణించారు. 1817 లో ఒక స్థల వివాదం కారణంగా లింకన్ కుటుంబం కెంటకి రాష్ట్రం నుండి ఇండియానా లోని పెర్రీ కౌంటీకి తమ నివాసం మార్చవలసి వచ్చింది. పెర్రీ కౌంటీ లో లింకన్ కుటుంబం సాముహిక శిబిరం లో తలదాచుకుని, కొంతకాలానికి అక్కడే స్థిరపడ్డారు.

అబ్రహాం కి 9 సం.ల వయస్సులో అతని తల్లి బాలింత జబ్బుతో మరణించింది. ఈ సంఘటన అబ్రహాంను మానసికంగా కుంగదీసింది. ఎప్పుడూ ఒంటరి తనంతో బాధపడుతూ, దాన్నుండి బయటపడటానికి ఎక్కువగా పని చేస్తుండే వాడు. భార్య మరణించిన కొన్ని నెలల తర్వాత ముగ్గురు పిల్లలు ఉండి భర్త చనిపోయిన సారా బుష్ జాన్ స్టన్ అనే మహిళను వివాహం చేసుకున్నాడు. సారా ఒక బలమైన వ్యక్తిత్వం కలిగిన మనిషి. అబ్రహాంకు చాలా త్వరగా సారాతో అనుబంధం ఏర్పడింది. తల్లితండ్రులు ఇరువురు నిరక్షరాస్యులయినప్పటికీ సారా ప్రోత్సాహంతో అబ్రహాం దృష్టి చదువు పై మళ్ళింది. కేవలం 18 నెలల కాలంలో ప్రాథమిక విద్యను పూర్తి చేశాడు. అప్పట్లో ఇండియానా రాష్ట్రంలో పుస్తకాలు తక్కువగా లభ్యమయ్యేవి. అబ్రహాం బైబిల్ తో పాటు ఆ రోజుల్లో(ప్రసిద్ధి రచయిత) రాబిన్సన్ క్రూసో పుస్తకాలు, ఈసోపు కధలు వంటి ప్రసిద్ధి చెందిన పుస్తకాలను చదివేవాడు. అందుకోసం మైళ్ళకొద్దీ దూరం నడిచి వెళ్ళేవాడు.

## న్యాయవాద జీవితం :-

1830 మార్చిలో తిరిగి లింకన్ కుటుంబం వారి నివాసాన్ని ఇల్లినయాస్ స్టేట్ లోని మెకన్ కౌంటీ కి మార్చింది. థామస్ మరోసారి తిరిగి తన నివాసాన్ని కోలస్ కౌంటీకి మార్చినప్పుడు 22 సంవత్సరాల అబ్రహాం మెకన్ లోనే కూలి పని చేస్తూ ఉండిపోయాడు. అ వయస్సులో లింకన్ పొడవాటి కాళ్ళతో సన్నగా ఉన్నప్పటికి శారీరకంగా దృఢంగా ఉండేవాడు. లింకన్ భాష మొరటుగా ఉండేది. పెద్ద పెద్ద అంగలతో వేగంగా నడిచేవాడు. ఇనుప గొడ్డళ్ళ కి వెల్డింగ్ చేయడం రైల్వే ఫెన్సింగ్, వంట చెరుకు కొట్టడం వంటి పనులు చేస్తుండేవాడు. తర్వాత కాలంలో లింకన్ ఇల్లినాయస్ రాష్ట్రంలోనే న్యూ సాలెం అనే ప్రదేశానికి నివాసం మార్చుకుని, అక్కడ గుమస్తాగా, పోస్ట్ మాస్టర్ గా రకరకాల పనులు చేస్తూ క్రమంగా ఒక కిరాణా షాప్ యజమానిగా ఎదిగాడు. ఈ ప్రాంతంలో లింకన్ అందరికి తలలో నాలుకలా ఉండేవాడు. తన వాక్చాతుర్య నైపుణ్యాన్ని ఎంతగానో మెరుగుపరచుకున్నాడు. 1832 లో (బ్లాక్ హాక్ యుద్ధం ) యునైటెడ్ స్టేట్ కి, స్థానిక అమెరికన్ తెగల వారికీ యుద్ధం సంభవించినప్పుడు అక్కడి స్థానికులు లింకన్ ని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఈ సమయంలో లింకన్ కి రాజకీయంగా అనేక మందితో పరిచయం కలిగింది.

బ్లాక్ హాక్ యుద్ధం తర్వాత 1834 లో విగ్ పార్టీ సభ్య నిగా ఇల్లినాయిస్ రాష్ట్ర అసెంబ్లీలో అడుగుపెట్టి తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. విగ్ పార్టీ ప్రతిపాదించిన పన్నుల విధానాన్ని లింకన్ సమర్ధించాడు. ఈ రాజకీయ అవగాహనే లింకన్ కి బానిసత్వం పట్ల నిర్దిష్టమైన ఆలోచన దృక్పథం ఏర్పడటానికి కారణమైంది. ఇదే సమయంలో అతనికి న్యాయవాది కావాలనే కోరికతో, ఇంగ్లాండ్ చట్టాలపై రాసిన పుస్తకాలను స్వీయ అధ్యయనం తో చట్టాలపై అవగాహన పెంపొందించుకున్నాడు. 1837 లో న్యాయవాదిగా నమోదు చేసుకుని, ఇల్లినాయిస్ రాష్ట్రం లోనే స్ప్రింగ్ఫీల్డ్ కు తన మకాం ను మార్చి, జాన్ స్టువర్ట్ గారి ఫోరం లో న్యాయవాదవృత్తిని ఆరంభించాడు.

అదే సమయంలో తనతో భావసారుప్యత కల్గిన అన్నే రుట్ లేడ్జ్ అనే యువతితొ ప్రేమలో పడ్డాడు. అయితే వారి వివాహానికి మునుపే న్యూ సేలం లో టైఫాయిడ్ ప్రబలడంతో 22 సం.ల చిన్న వయసు లోనే అన్నే మరణించింది. ఆమె మరణంతో లింకన్ ఎంతగానో కృంగిపోయాడు . 1844 లో అబ్రహం లింకన్, విలియం హెర్న్డాన్ భాగస్వామ్యంతో ప్రాక్టీస్ మొదలు పెట్టాడు. వారిరువుకి న్యాయపరమైన సిద్ధాంత విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా, వృత్తిపరంగా సాన్నిహిత్యాన్ని గలిగి ఉండేవారు. న్యాయవాదిగా ఆరంభంలో చక్కటి జీవితాన్ని అనుభవించినప్పటికీ, చేతులనిండా పనిలేక , లింకన్ ఇల్లినయాస్ రాష్ట్రంలోని కోర్టులన్నింటికి తిరుగుతూ ప్రాక్టీస్ పెంచుకున్నాడు.

## రాజకీయ ప్రవేశం: -

U S హౌస్ అఫ్ రిప్రెజెంటేటివ్కికి 1847 నుండి 1849 వరకు ప్రతినిధిగా సేవలందించాడు. జాతీయ రాజకీయాల్లోకి లింకన్ యుక్క ఆకస్మిక ప్రవేశం గురించి చెప్పాలంటే అది చాలా సంక్షిప్తం. ఇల్లినాయిస్ రాష్ట్రంలో విగ్ పార్టీ ఏకైక ప్రతినిధిగా పార్టీకి చాలా విధేయుడుగా ఉంటూ కొన్ని రాజకీయ గ్రూపులతో స్నేహం కలిగి ఉండేవాడు. అబ్రహం లింకన్ హౌస్ లో ప్రతినిధిగా ఉన్నప్పుడే మెక్సికో అమెరికన్ యుద్ధాన్ని విమర్శిస్తూ 1848 లో జకారీ టేలర్ యుక్క అధ్యక్షా అభ్యర్ధిత్వాన్ని సమర్ధించాడు కానీ లింకన్ యుద్ధానికి వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలు అతనికి అపకీర్తిని తెచ్చి పెట్టింది. లింకన్ రెండోసారి ఎన్నికల్లో పోటీచేయడం ఇష్టంలేక తిరిగి స్ప్రింగ్ఫీల్డ్ లో న్యాయవాద వృత్తిని తిరిగి ప్రారంభించాడు.

1850 నాటికి ఇల్లినాయిస్ లో రైల్ రోడ్ పరిశ్రమ ప్రగతి వేగాన్ని అందుకోవడంతో పాటు ఇల్లినాయిస్ అనేక కంపెనీ లకు ప్రముఖ వ్యాపార కూడలిగా మారింది. అనేక కేసుల్లో విజయాలు సాధించడంతో లింకన్ కి అనేక బ్యాంకులు, ఇన్సురెన్స్ కంపెనీలు, పరిశ్రమలు కక్షిదారులుగా చేరారు. క్రిమినల్ కేసులను కూడా వాదించడం ఆరంభించాడు. ఒక క్రిమినల్ కేసులో లింకన్ యొక్క క్లైంట్ హత్యానేరం మోపబడి ఉన్నాడు. ఆ కేసు లో ఒక సాక్షి హత్య చేస్తుండగా తను వెన్నెల వెలుగులో లింకన్ యుక్క క్లైంట్ ను చూసానని సాక్ష్యం చెప్పాడు. అప్పుడు లింకన్ ఆరోజు చీకటిగా ఉందని, కాబట్టి ఆ సాక్ష్యం చెల్లదని నిరూపించి తన క్లైంట్ ను రక్షించాడు.

అన్నే రుట్లేడ్జ మరణించిన సంవత్సరం తర్వాత మేరీ ఓవెన్స్ అనే స్త్రీతో ప్రేమలో పడ్డాడు. కొన్ని నెలల తర్వాత వివాహం నిశ్చయమైంది. కానీ లింకన్ త్వరలోనే ఆ వివాహాన్ని రద్దు చేసుకున్నాడు. 1840 లో లింకన్ మేరీ టాడ్ అనే ఉన్నత కెంటకి కుటుంబానికి చెందిన విద్యావంతురాలైన మహిళాతో అనుబంధం పెంచుకున్నాడు. వారిరువురు నవంబర్ 4, 1842 న వివాహం చేసుకున్నారు. వారికి నలుగురు సంతానం, కానీ వారిలో రాబర్ట్ తప్ప మిగిలిన ముగ్గురు బాల్యం లోనే మరణించారు.

## అధ్యక్షుడిగా ఎన్నిక :-

1854 లో అమెరికన్ కాంగ్రెస్ కాన్సాస్-నెబ్రాస్కా చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం మిస్సోరి ఒప్పందాన్ని ఉపసంహరించడమే కాక యునియన్లోని మిగిలిన రాష్ట్రాలు బానిసత్వం పై స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించింది. ఈ చట్టం కాన్సాస్ , ఇల్లినాయిస్ రాష్ట్రాల్లో హింసాత్మక చర్యలను ప్రేరేపించింది. ఈ సమయంలో రిపబ్లిక్ పార్టీ ప్రాబల్యం పెరిగింది. ఈ పరిస్థితులన్ని లింకన్ లోని రాజకీయ నాయకుణ్ణి నిద్రలేపా బానిసత్వం పై లింకన్ కి మరింత స్పష్టమైన అవగాహన కలిగింది. లింకన్ 1856 లో రిపబ్లికన్ పార్టీలో చేరాడు.

1857 లో అమెరికన్ సుప్రీం కోర్టు బానిసలపై ఒక వివాదాస్పదమైన నిర్ణయాన్ని వెలువరించింది. ఆఫ్రికన్ – అమెరికన్ లకు ఎటువంటి వారసత్వపు హక్కులు లేవని దాని సారాంశం. అమెరికన్ వ్యవస్థాపకులు ప్రవచించిన మనుష్యులందరికి సమాన ప్రాథమిక హక్కులు ఉంటాయనే భావాన్ని నమ్మిన వ్యక్తి లింకన్. తదుపరి ఎన్నికల్లో అప్పటికే US సెనేటర్ గా ఉన్న స్టీఫెన్ డగ్లాస్ పై పోటి చేయాలనీ నిశ్చయించుకున్నాడు. నామినేషన్ సమయంలోనే తన ప్రసంగంలో డగ్లాస్ ని, సుప్రీం కోర్టును, ఇంకా బానిసత్వాన్ని సమర్ధిస్తునందుకు అప్పటి అధ్యక్షుడు బుచానన్ ను విమర్శించాడు. ప్రజలను విభజించాలనుకునే ఏ ప్రభుత్వం నిలబడదని ఆ ప్రసంగం లో పేర్కొన్నాడు.

1858 లో సెనేట్ ఎన్నికల ప్రచారం లో ఇల్లినాయిస్ రాష్ట్ర వ్యాప్తంగా ఏడు నగరాల్లో సమావేశాలు ఏర్పాటు చేయడం జరిగింది. అభ్యర్ధులు ఇరువురు కూడా రాష్ట్ర సమస్యలు మొదలు ప్రచ్చన్న విస్తరణ వరకు ఎన్నో అంశాలపై ఉత్తేజకరమైన ఉపన్యాసాలు ఇచ్చారు. కానీ అన్నింటికన్నా ముఖ్యసమస్య బానిసత్వం మాత్రమే. వార్తాపత్రికలన్నీ వారి ఉపన్యాసాలపై కవరేజీ ఇచ్చాయి. చివరగా స్టీఫెన్ డగ్లాస్ ఎన్నుకోబడినప్పటికి లింకన్ దృష్టి దేశ రాజకీయాల పై కేంద్రీకరించే అవకాశం కలిగింది

1860 లో ఇల్లినయాస్ రాష్ట్రంలోనే ఎన్నో రాజకీయ సంస్థలు లింకన్ యొక్క అధ్యక్ష అభ్యర్ధిత్వాన్ని సమర్ధిస్తూ ప్రచారం ఆరంభించాయి. మే 18 న చికాగో లోని రిపబ్లిక్ నెషనల్ కన్వేన్షన్, అధ్యక్ష అభ్యర్ధిత్వానికి న్యూయార్క్ నుండి పోటిలో ఉన్న విలియం సేవార్డ్, ఒహియా నుండి పోటీలో ఉన్న సాల్మన్ చేజ్ కన్నా లింకన్ మెరుగైన అభ్యర్ధిగా వర్ణించింది. అబ్రహం లింకన్ తను పోటి చేయడానికి బానిసత్వం పట్ల తనకున్న సానుకూల దృక్పధంతో పాటు జాతీయ మౌలిక వసతుల కల్పనా మరియు రక్షిత పన్నువిధానం ఎంచుకున్న ముఖ్యమైన అంశాలు. లింకన్ జనరల్ ఎలక్షన్స్ లో పాపులర్ ఓట్లలో 40% వచ్చాయి కానీ ఎలక్టోరల్ ఓట్లు ౩౦౩ కి గాను 180 వచ్చాయి.

అబ్రహం లింకన్ ఎన్నికలలో విజయం తర్వాత ఒక బలమైన మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసాడు. తన రాజకీయ ప్రత్యర్దులైన విలియం సేవార్డ్, సాల్మన్ చేజ్, ఎస్వర్ట్ బేట్స్ , ఎడ్విన్ స్టాన్టెన్ లాంటి వారికీ మంత్రివర్గంలో చోటు కల్పించి “మిత్రులను దగ్గరగా ఉంచుకో, శత్రువులను మరింత దగ్గరగా ఉంచుకో” అన్న నానుడిని నిజం చేశాడు. మొదటి సారి అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అతని మంత్రివర్గమే అతని బలంగా నిలిచింది .

అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారానికి ముందే 1861 మార్చిలో యూనియన్ నుండి 7 దక్షిణాది రాష్ట్రాలు స్వాతంత్ర్యం ప్రకటించుకోగా ఏప్రిల్ లో US మిలటరీ బలగాలు సౌత కరోలినా రాష్ట్రంలో ని చార్లస్టన్ హార్బర్ లో నిర్బంధం లో ఉన్న సమేతర్ కోటను రక్షించడానికి 1861 ఏప్రిల్ 12 నాడు పేల్చిన మొదటి తుపాకీ గుండుతో అమెరికా అంతర్యద్ధం మొదలైంది .

**అమెరికా అంతర్యుద్ధం** :- అబ్రహాం లింకన్ అప్పటి వరకు ఏ అధ్యక్షుడు ఎదుర్కోనన్ని సమస్యల్ని ఎదుర్కోవలసి వచ్చింది. లింకన్ కోశాగారం నుండి 2 మిలియన్ డాలర్లను, కాంగ్రెస్ అనుమతి లేకుండా యుద్ధ సామాగ్రి కొనుగోలు కోసం మంజూరు చేసాడు. ఇంకా యుద్ధ ప్రకటన రాకముందే 75000 మందిని స్వచ్ఛంద సైనికులుగా మిలటరీ లోకి ఆహ్వానించాడు. కుట్రదారులందరిని అరెస్టులు చేయించాడు. అబ్రహం లింకన్ అన్ని వైపులా నుండి మాటల్లో విమర్శలు ఎదుర్కొన్నాడు. లింకన్ తరచూ తన జనరల్స్, మంత్రివర్గ సహచరుల నుండి, పార్టీ నుండి మరియు మెజారిటీ అమెరికన్ ప్రజల నుండి విభేధించవలసి వచ్చింది.

సంవత్సరం పటుసాగిన యుద్ధం తర్వాత సగానికి పైగా ఖాళీ అయిన సైన్యంతో, యుద్ధంలో ఉన్న అమెరికన్ ఆర్మీలో స్థైర్యం నింపడం మరియు అమెరికన్ యూనియన్ యొక్క ఏకత్వం కొరకు బలంగా నిలబడి ఉండడం కష్టసాధ్యంగా మారింది. 1862 సెప్టెంబర్ 22 న యూనియన్ సైన్యాలు కొంత పై చేయి సాధించినప్పుడు అబ్రహం లింకన్ లో ఆశలు చిగురించాయి. యుద్ధనినాదాన్ని 'యూనియాన్ని ఏకం చేయడం' నుండి 'బానిసత్వాన్ని రూపుమాపే' దిశగా మార్చాడు. 1863 జనవరి 1న ఒక ప్రకటన చేసాడు. అ ప్రకటనలో అప్పటివరకు బానిసలుగా ఉన్న వారందరూ నాటి నుండి స్వేచ్ఛ జీవులుగా ప్రకటించాడు.

తదుపరి యుద్ధప్రయత్నాల్లో యూనియన్ యొక్క మిలటరీ విజయాని కంటే కూడా శత్రువుల బలాన్ని తగ్గించడం పై దృష్టి కేంద్రీకరించాడు. 1864 నాటికి శత్రువులు తన దృష్టిని బహిరంగ యుద్ధం పై నుండి గెరిల్లా యుద్ధం వైపు మార్చుకున్నారు. దాంతో లింకన్ అధ్యక్ష పదవి మొదటి విడత తోనే అయిపోయిందని అనుకున్నారు.కానీ రెండవసారి కూడా లింకన్ పాపులర్ ఓట్లలో 55%, ఎలాక్టోరాల్ ఓట్లలో 243 కు గాను 212 ఓట్లను గెలుచుకున్నారు. 1865 ఏప్రిల్ 5 న వర్జీనియా రాష్ట్ర ఆర్మీ కమాండర్ జనరల్ రాబర్ట్ లీ తన సైన్యంతో యునియన్ యొక్క జనరల్ యులిసెస్ గ్రాంట్ ముందు లొంగి పోవడంతో అమెరికన్ అంతర్యుద్ధం పూర్తిగా ముగిసిపోయింది.




**లింకన్ హత్య :-**
1863 లో యుద్ధం అంత్యదశలో ఉండగానే యూనియన్ లో పునర్నిర్వణ పనులు మొదలై లింకన్ తిరిగి యూనియన్లో కలిసే వారికీ అనుకూలంగా సులభమైన షరతులతో ఒక పాలసీని అమలు చేశాడు. కానీ లింకన్ ప్రవేశ పెట్టిన పాలసీ కొన్ని రాడికల్ గ్రూపుల వారికి రుచించలేదు. విడిపోయిన రాష్ట్రాల పై ఇంత తక్కువ షరతులు కాక, కాస్త కఠినమైన ఆంక్షలుండాలని వారు ఆశించారు. అంతర్యుద్ధం ముగిసిన తర్వాత రాజకీయ యుద్ధాన్ని పూర్తిగా ఎదుర్కోక ముందే అబ్రహం లింకన్ 1865 ఏప్రిల్ 14 న వాషింగ్టన్ లోని ఫోర్డ్ థియేటర్ లో భార్యతో కలిసి నాటకం తిలకిస్తుండగా, ప్రసిద్ధ నటుడిగా పేరున్న రాడికల్ సానుభూతిపరుడు జాన్ విల్కిస్ బుత్ , లింకన్ ని హత్యచేసాడు. లింకన్ ను థియేటర్ నుండి పీటర్సన్ హౌస్ కు తరలించిన తర్వాత తొమ్మిది గంటలు కోమాలో ఉండి మరునాటి రోజు ఉదయం మరణించాడు. రాజధానిలో సందర్శన అనంతరం ఆయన పార్థివ దేహానికి , ఇల్లినయాస్ రాష్ట్రం లోని స్ప్రింగ్ఫీల్డ్ లో అంత్యక్రియలు జరిపించారు.

PEOPLE FOR INDIA
Lead with values...

## 3.3 A. P. J. అబ్దుల్ కలాం

**(అక్టోబర్ 15, 1931- జులై 27, 2015)**

ఉపోద్ఘాతం:అవుల్ ఫకీర్ జైనులాబ్దిన్ అబ్దుల్ కలాం మన దేశానికి 11 వ రాష్ట్ర పతిగా 2002 నుండి 2007 వరకు పనిచేశారు. అణు శక్తి రంగంలో భారత్ ప్రగతికి మూలకారకుడయిన ఆయనను ప్రజల రాష్ట్రపతిగాను "మిసైల్ మాన్ అఫ్ ఇండియా" గానూ ప్రసిద్ధినొందరు.

**బాల్యము** -విద్య : అబ్దుల్ కలాం అక్టోబర్ 31, 1931 న తమిళనాడులోని రామేశ్వరంలో ఒక మధ్యతరగతి కుటుంబములో జన్మించారు. వీరి తండ్రి జైనలుద్దిన్ పడవనడిపే పరిశ్రమలో కార్మికుడిగా పనిచేసేవాడు. కలాం తండ్రి నిరక్షరాస్యుడయినప్పటికీ తనకుమారుడు బాగా చదవాలని కోరుకొనేవాడు. కలాం ఉదయం 4 గం,,లకు లేచి స్నానం చేసి గణిత శాస్త్ర తరగతులకు వెళ్ళేవాడు. గణిత క్లాసుకాగానే తన సోదరుడు షంషుద్దిన్ తోపాటు పేపరుబోయ్ గా పని చేసేవాడు. రాత్రికూడా 11 గంటల వరకు చదువుకునేవాడు. ఇలా కలాం రోజువారీ కార్యక్రమాలు ఉదయం 4 గంటలకు మొదలై రాత్రి 11 గంటలకు పూర్తయ్యేవి.

కలాం తెలివైన విద్యార్థి. ఉపాధ్యాయులకు అభిమాన పాత్రుడు. వారి వల్ల నిరంతరం ప్రేరణ పొందేవాడు. ఆ తరువాత రోజుల్లో తన ఉపాధ్యాయులు అయ్యంగార్ , సోలోమన్ ల గురించి ఆయన ఎప్పుడూ చెప్పేవారు. పాఠశాల బయట తన బావ అహ్మద్ జలాలుద్దిన్, సోదరుడు షంషుద్దిన్ లు ప్రకృతి గురించి చెప్పేవారు. ఆకాశంలో ఎగురుతున్న పక్షులను చూసి పిల్లవాడిగా ఉన్నపుడు కలాం చాల ఆనందపడేవాడు.ఆ ఆనందమే తరువాత కాలంలో ఆకాశంలో ఎగిరే ఎయిర్ క్రాఫ్ట్ లను తయారు చేయడానికి కారణమయింది.
పాఠశాల విద్య తరువాత సెయింట్ జోసఫ్ కళాశాల,తిరుచిరాపల్లి లో భౌతికశాస్త్రంలో చేరాడు. కానీ ఆ కోర్సు తనకు అసంతృప్తినిచ్చిందని చెప్పుకున్నారు. కానీ అప్పుడే గొప్ప ఇంగ్లీషు రచయితలు అయిన లియోటల్ స్టాయ్, , ధామస్ హార్డ్, మరియు స్కాట్ పెట్టర్ లాంటి గొప్పరచయితల సాహిత్యపరిచయం లభించింది. ఆ తరువాత ఏరోస్పేస్ ఇంజనీరింగ్, మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో చేరారు. తన పనితీరుతో స్కాలర్ షిప్ తో పాటుగా, ప్రొఫెసర్ ల మెప్పు కూడా పొందాడు.
**ఉద్యోగ ప్రస్థానము**: MIT లో చదువు పూర్తి చేసుకొని 1960లో DRDOలో సైంటిస్ట్ గా ప్రవేశించాడు. తరువాత 1969 లో ISROకు బదిలీ అయ్యారు. అక్కడే భారత మొదటి SLV ప్రాజెక్టు డైరెక్టరుగా రోహిణీ ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి విజయవంతంగా ప్రయోగించారు. 1970 – 90 మధ్య కాలంలో విజయవంతమైన SLV III, PSLV ప్రాజెక్టుల్లో మరియు బాలిస్టిక్ మిస్సైల్స్ మరియు రాకెట్ టెక్నాలజీ ని అభివృద్ధి చేయడంలో ఆయన కృషి అపారం. కేవలం 14 సంవత్సరాల కాలంలో పృథ్వీ, ఆకాశ్, అగ్ని, నాగ్, త్రిశూల్, అర్జున్ వంటి క్షిపణులు అభివృద్ధి చేశారు. అయన కృషి ఫలితంగానే భారతదేశం అంతరిక్షరంగంలో ప్రగతి సాధించిన దేశాల సరసన చేరింది. 1974 లో పోఖ్రాన్ -I, 1998 లో పోఖ్రాన్ -II న్యూక్లియర్ టెస్టు లు నిర్వహించడం లో సాంకేతికంగా, రాజకీయంగా కలాం ముఖ్యమైన పాత్రను నిర్వహించారు.

గొప్ప దార్శనికుడైన కలాంకి పలు విశ్వవిద్యాలయాలు, సంస్థలు గౌరవ డాక్టరేట్ పట్టాలను ఇచ్చాయి. అంతేకాక ప్రభుత్వం 1981 లో పద్మభూషణ్ , 1990 లో పద్మవిభూషణ్, 1997 లో భారత్ లో అత్యున్నత పురస్కారమైన భారతరత్న బిరుదును ఇచ్చింది. 2002 లో భారత రాష్ట్రపతిగా ఎన్నికైన తరువాత కూడా తన పదవికాలంలో వందల మంది పరిశోధకులకు, 50 ప్రయోగశాలల శాస్త్రవేత్తలకు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థకు మార్గదర్శకులుగా ఉన్నారు.

కలాం దేశంలోని 28 విశ్వవిద్యాలయాల నుండి డాక్టరేట్ డిగ్రీలతో పాటు , అనేక అవార్డులు పొందారు.

కలాం ముఖ్యమైన రచనలు 1, **Wings of Fire** 2) **India 2020 - A Vision for the New Millennium**
3) **My journey** 4) **Ignited Minds - Unleashing the power within India** వంటి పదులకొద్ది పుస్తకాలూ ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధిపొందడమే కాక , అనేక భాషలలోనికి అనువదించబడినాయి.



కలాం తన రచన ఇండియా-2020 లో "భారత్ ఒక అగ్రగామి దేశంగా, విజ్ఞానంలో ముందంజలో ఉంది, అభివృద్ధి చెందిన దేశంగా 2020 నాటికీ చేరుతుందని" విశ్వసించారు.

"నీకు జీవితంలో ఒక ఆశయం ఉంటే దానిగురించి కలగనాలి, దానిగురించిన జ్ఞానాన్ని సంపాదించాలి, నిరంతరం శ్రమిస్తూ ఉండాలి, ఆశయ సాధన లో సమస్యలు ఎదురు అవుతూ ఉంటాయి వాటిని ఎదుర్కొంటూ ముందుకు వెళితే విజయం మన స్వంతం అవుతుంది." అని ఆయన చెప్పే మాట మనకు శిరోధార్యం, అనుసరణీయం.

సూచన: గైడ్ టీచర్ మరికొంతమంది నాయకుల గురించి సేకరించి విద్యార్థులకు తెలియచేయాలి.



## 4. ఉపన్యాసము ఒక అవసరమైన కళ

నాయకత్వ లక్షణాలలో ముఖ్యమైనది సమూహాన్ని ఉద్దేశించి ప్రసంగించడం. ప్రసంగ నైపుణ్యం కల నాయకుడు తను చెప్పదలచుకున్న అంశాన్ని ఎక్కువ మంది శ్రోతలకి విజయవంతంగా అందించగలడు. తమ అభిప్రాయాలను స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో వ్యక్తం చేసేవారినే ప్రజలు తమ నాయకునిగా ఎన్నుకుంటారు.

పాఠశాలల్లో, కళాశాలల్లో, ఉపన్యాస కళకి సంబంధించిన నైపుణ్య శిక్షణ పై పెద్దగా దృష్టిపెట్టట్లేరు. PFI ఇటువంటి నైపుణ్యాన్ని యువతకు అందించి వారి ఆలోచనలను సరైన పద్ధతిలో వెల్లడించేలా, ఇతరుల ఆలోచనా దృక్పదాన్ని అంచనా వేసేలా నాయకత్వ లక్షణాలను పెంపొందించే ప్రయత్నాలు చేపట్టండి.

**శిక్షణావిధానం :-**

గైడ్ టీచర్ సిలబస్ లో సూచించిన ఉదాహరణల ఆధారంగా బహిరంగ ఉపన్యాస పద్ధతి పై అవగాహన కల్పిస్తారు. ఈ ఉదాహరణలకు సంబంధించిన కొన్ని మూలా సూత్రాలను టోస్ట్ మాస్టర్ ఇంటర్నేషనల్ (Toastmasters International) అనే స్వచ్ఛంద సంస్థ నుండి గ్రహించినవి. అభ్యసన కార్యక్రమం తరగతి గదిలో జరుగుతుంది. మొదట లెవల్ లో విద్యార్థులను 3 ఉపన్యాసాల పై అభ్యాసన చేయించవలసి ఉంటుంది. వారి ఉపన్యాసములను గైడ్ టీచర్ వర్క్ షీట్స్ లో సూచించిన విధంగా మూల్యంకనం చేయవలసి ఉంటుంది.

ప్రతి ఉపన్యాసం కూడా దానికి ముందు నేర్చుకున్న ఉపన్యాసం పై ఆధారపడి ఉంటుంది. మొదట అభ్యసించిన ఉపన్యాసంపై ఆధారపడి తదుపరి ఉపన్యాసాన్ని అభివృద్ధి చేయవలసి ఉంటుంది. విద్యార్థులు మొదట 'ఐస్ బ్రేకర్' ఉపన్యాసం ఇవ్వడానికి, అనగా వారిలోని భయం, నలుగురి ముందు మాట్లాడటానికి ఉండే బిడియం, సంకోచాన్ని పోగొట్టే విధంగా, శిక్షణ ఇవ్వాలి. మొదటి ఉపన్యాసం కాబట్టి తేలికైన అంశం ఎంచుకోవాలి. ఉదాహరణకి "**స్వీయపరిచయం**" లాంటివి. ఆ తరువాత ఉపన్యాస నిర్వహణ, ఉపన్యాస ఉద్దేశ్యము, సరైన పదాల వాడుక, కంఠధ్వని, బాడీ లాంగ్వేజ్ పై దృష్టి సారించాలి. అలాగే ఉపన్యాసమునకు సంబంధించిన సమాచార సేకరణ, విజువల్ ఎయిడ్స్ వినియోగం, ఇతరులను ఆకట్టుకునే విధంగా, స్ఫూర్తి వంతంగా ఎలా ఉపన్యసించాలో నేర్చుకుంటారు.

శిక్షణలో చాలా వరకు క్లుప్తమైన ఉపన్యాసాలు అంటే 4 నుండి 6 నిముషాలు ఉండే విధంగా చూడాలి. దీని వలన అదే అంశంపై అందరి ప్రసంగాలను మూల్యాంకనం చేసి స్పందనను నమోదు చేయడం ఉపాధ్యాయులకు సులభంగా ఉంటుంది. ఉపాధ్యాయులు విద్యార్థుల బలాలను, బలహీనతలను, ప్రసంగంపై అభిప్రాయాలను, ప్రసంగం లో మెరుగుపరుచుకోవడానికి కావలసిన సలహాలను అందించాలి. ప్రతి ఉపన్యాసం కూడా వర్క్ షీట్ ద్వారా మూల్యాంకనం చేయబడుతుంది. ప్రతి

ఉపన్యాసానికి ప్రత్యేకమైన వర్క్ షీట్ ఉంటుంది. దీన్ని ఉపాధ్యాయులు పూర్తి చేయుట ద్వారా విద్యార్థులలో మెరుగుపడిన మరియు మెరుగుపరుచుకోవాల్సిన నైపుణ్యాల గురించి అవగాహన కల్పించవచ్చు. *మూల్యాంకనం యొక్క ముఖ్య ఉద్దేశ్యం: విద్యార్థులను మరింత సమర్థులైన ఉపన్యాసకులు గా మలచడమే..*

**ప్రోత్సాహకాలు: -** PFI యువతలోని ప్రసంగ నైపుణ్యాలు మరియు నాయకత్వ లక్షణాలను వెలికి తీయడంతో పాటు ఈ పుస్తకం లో సూచించబడి ప్రాజెక్టులను పూర్తి చేసిన వారికి అనేక ప్రోత్సాహకాలు అందిస్తుంది.

**ప్రసంగ వ్యవధి: -** విద్యార్థి తాను చెప్పదలచుకున్న అంశాన్ని నిర్దిష్ట సమయంలో పూర్తి చేయడం, ఉపన్యాసశిక్షణ లో పాటించవలసిన ఒక నియమం. ఉపాధ్యాయుడు ఒక విద్యార్థి సహాయంతో సమయాన్ని సూచించుటకు ఏర్పాట్లు చేసుకోవాలి. ఆ రోజుకు సహాయంగా ఉన్న ఆ విద్యార్థిని 'టైమర్' గా వ్యవహరించాలి. 'టైమర్' గా ఉన్న విద్యార్థి సమయాన్ని సూచించుటకు గ్రీన్, ఎల్లో , రెడ్ కార్డులతో చివరి బెంచ్ లో కూర్చొని ఉంటాడు. దానివల్ల అతను కార్డుల ద్వారా టైమ్ సూచించినప్పుడు ప్రేక్షకుల ఆసక్తికి ఇబ్బంది లేకుండా కేవలం ఉపన్యాసకుడు మాత్రమే గ్రహించగలుగుతాడు. విద్యార్థి మాట ద్వారా గాని లేదా ఏదైనా చర్య ద్వారా ఉపన్యాసాన్ని ఆరంభించగానే టైమర్ సమయాన్ని లెక్కించడం ప్రారంభిస్తాడు.

ఉపన్యాసకుడు ప్రసంగ సమయం పూర్తి కావస్తున్నప్పుడు టైమర్ గ్రీన్ కార్డు సూచిస్తాడు. ఇప్పుడు ఉపన్యాసం పోటీలో ఉన్నట్లుగా పరిగణించబడుతుంది. ఉపన్యాసం ముగించ వలసిందిగా, టైమర్ ఎల్లో కార్డ్ ద్వారా సూచిస్తాడు. దీని ద్వారా ఉపన్యాసకునికి ప్రేక్షకులకు తన ముగింపు తెలియజేయుటకు అవకాశముంటుంది. ఉపన్యాస సమయం ముగిసిందని, టైమర్ రెడ్ కార్డ్ ద్వారా సూచిస్తాడు. రెడ్ కార్డ్ చూపిన తదుపరి 30 సెకండ్లలో ముగించనట్లయితే ఆ ఉపన్యాసకుడు పోటీకి అనర్హుడవుతాడు. అధిక సమయం మాట్లాడడం వల్ల ప్రేక్షకులు ఆసక్తి కోల్పోతారు, ఉపన్యాసకుడి పట్ల గౌరవం కూడా తగ్గుతుంది. దీని వల్ల ప్రసంగం పట్ల వ్యతిరేక భావన ఏర్పడే అవకాశం ఉంటుంది. ఉపన్యాసంలో కాల వ్యవధులు ఈ క్రింది పట్టిక ద్వారా చూపబడినవి.

| ప్రసంగ సమయం | గ్రీన్ కార్డు | ఎల్లో కార్డు | రెడ్ కార్డు |
|---|---|---|---|
| 4నుండి6 నిముషాలు | 4 నిముషాలు | 5 నిముషాలు | 6 నిముషాలు |
| వివరణ | సమయం పూర్తి కావస్తున్నది | ప్రసంగాన్ని ముగించమని అర్థం | సమయం అయిపోయింది ప్రసంగం ఆపమని అర్థం |

ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా పాటించినప్పుడు, ఉపాధ్యాయుడు సమర్థవంతంగా మార్గదర్శకత్వం వహించినప్పుడు , దీని వలన కలిగే ప్రయోజనాన్ని అభ్యాసకులు పొందగలుగుతారు.

# 5. గైడ్ టీచర్ బోధించవలసిన పాఠాలు

గైడ్ టీచర్ మొదటి లెవల్ లో అభ్యాసకులను ఉద్దేశించి బోధించవలసిన రెండు పాఠాలు ఈ అధ్యాయంలో ఉంటాయి. అవి

1) ఐస్ బ్రేకర్ గురించి
2) ఉపన్యాసాన్ని క్రమపద్ధతి లో సిద్ధం చేసుకొనుట, ఉపన్యాస అంశాన్ని స్పష్టంగా తెలియజేయుట గురించి .

## 5.1 :: ఐస్ బ్రేకర్

ఇది మీలో ఉండే బిడియం, భయాలను తొలగించే ప్రయత్నం. ప్రసంగించడంలో నైపుణ్యం పెంచుకోవడానికి, మొదట మీకు బాగా తెలిసిన విషయం గురించి మాట్లాడటం సౌలభ్యంగా వుంటుంది. ఉదాహరణకు **స్వీయ పరిచయం**. నిజానికి ఇది 5,6 ని, లో పూర్తయేది కాదు, కానీ ఆసక్తి కరమైన మూడు, నాలుగు పాయింట్లు ఎంచుకొని మాట్లాడితే సరిపోతుంది. వాటిలో తాము పుట్టిన ప్రదేశం , చదువు లేదా కుటుంబం గురించి, లేదా తమపై ప్రభావం చూపిన ఒక సంఘటన గురించి, లేదా తమకు నచ్చిన వృత్తుల గురించి కూడా చెప్పవచ్చు. ఒక సారి ఏం చెప్పాలో నిర్ణయించుకొని వాటిని సందర్భానుసారంగా

కథలాగా అల్లుకొని, మిత్రులతో పిచ్చాపాటి మాట్లాడుతున్నట్లుగా చెప్పవచ్చు. స్వీయ అనుభవాలను ప్రేక్షకులతో పంచుకోవచ్చు.

**ఆరంభం ప్రసంగ అంశం ముగింపు** :

ప్రేక్షకులను తమవైపు ఆకర్షించుకోవడానికి, ప్రసంగానికి ఆసక్తి కరమైన ఆరంభం ఉండాలి. అలాగే మంచి ముగింపు కూడా. అవసరమైతే వాటిని ప్రత్యేకంగా గుర్తుంచుకోండి. అల గుర్తుంచుకొంటే ఉపన్యాసం యిచ్చేటపుడు ఆత్మవిశ్వాసంతో ఉంటాము. అలాగే ప్రసంగ అంశంలో, చెప్పాలనుకున్న వాటిని కొన్ని ముఖ్యమైన పాయింట్లుగా (3 లేదా 4) ఎంచుకొని వాటిని వివిధ ఉదాహరణలు, సంఘటనలు ఉటంకిస్తూ ప్రసంగించాలి. అలాకాకుండా చెప్పాలనుకున్న వాస్తవాలు, అభిప్రాయాలను మాత్రమే చెబితే ఉపన్యాసం యాంత్రికంగా ఉండటమే కాక, వినే వారు అన్నింటిని గుర్తుంచుకోలేక పోవచ్చు. అలాగే ఒక పాయింట్ ను మరోసారి వేరు వేరు వాక్యాలుగా మల్చి చెప్పడం ద్వారా ప్రేక్షకులకు ప్రసంగం సులభగ్రాహ్యం అవుతుంది. ఇది నేర్చుకోవలసిన మంచి నైపుణ్యం. ఒకవేళ చెప్పాలనుకున్న పాయింట్లు మరిచి పోతామనుకుంటే సంక్షిప్తంగా రాసుకోవచ్చు. అలా రాసుకున్న దాన్ని పోడియం పై ఉంచుకోవచ్చు. అవసరమైన సందర్భాల్లో చూడవచ్చు. కానీ గుర్తుంచుకోండి!! ప్రసంగించడం, చదవడం ఒకటి కాదు. అది కేవలం మరిచిపోకుండా ఉండటానికే కానీ చూసి చదవడానికి కాదు. చాల మంది వక్తలు మొదటగా ప్రసంగం మొత్తం రాసుకొని తరువాత దానిని కీనోట్స్ లాగా మార్చుకుంటారు .

**ప్రసంగానికి సిద్ధం కావటం:-** ప్రసంగ పాఠం సిద్ధం అయిన తరువాత అంకం దానిని సభలో ప్రసంగించడం. మీకు సౌలభ్యంగా అనిపించినంత వరకు, యివ్వాలనుకున్న ప్రసంగాన్ని మీ మిత్రుడి వద్దనో, కుటుంబసభ్యుల దగ్గరో అభ్యాసం చేయండి. వారు అవసరమైన సలహాలు ఇస్తారు. లేదా ఫోన్ లో రికార్డు చేసుకొని వినండి. ప్రస్తుతానికి మీగురించి మీకు తెలిసిందే కాబట్టి, ఆరంభం, ముగింపు ను మాత్రం గుర్తుంచుకుంటే సరిపోతుంది. అవసరమైన మార్పులు మీ ప్రసంగంలో చేసుకోండి. మీరిచ్చే ప్రసంగం గురించి, ప్రేక్షకుల గురించి అతిగా భయపడకండి. ప్రేక్షకులు కూడా మీ ప్రసంగాన్ని విజయవంతంగా యివ్వాలనే కోరుకుంటారన్న సంగతి మరవకండి. అలాగే ప్రసంగానికి ముందు మీ వేషధారణ సందర్భానుసారంగా ఉండేలా చూసుకోండి. మీరు విశ్వాసంతో ఉంటే ప్రసంగాన్ని కూడా సమర్ధవంతంగా ఇవ్వగలుగుతారు.

**ప్రసంగించడం:-** ప్రసంగం తయారీ, అభ్యాసం అయిపోయింది. ఇంకా ఉపన్యసించడమే తరువాయి. ప్రసంగానికి మొదట్లో ఆందోళనగా అనిపించడం సాధారణం, అది ఎంత గొప్ప వక్తకయినా సరే గొంతులో సన్నని వణుకులాంటిది కనిపిస్తుంది. కానీ ఉపన్యాసం యివ్వడంలో లీనమయిన తర్వాత అది మాయమైపోతుంది. ప్రేక్షకులు కూడా మిమ్మల్ని గమనించడం మానేసి మీరు చెప్పే విషయంపై దృష్టి పెడతారు. ప్రసంగానికి ముందు గట్టిగ గాలి పీల్చి, నెమ్మదిగా వదలండి. ఇది మీ గొంతు సహజంగా, గంభీరంగా ఉండటానికి ఉపకరిస్తుంది. ప్రేక్షకుల వైపు చూస్తూ ప్రసంగాన్ని మొదలు పెట్టండి. ప్రేక్షకులలో ఒకరి వైపుగా సూటిగా చూస్తూ మాట్లాడండి, తరువాత మరొకరిని, అలా కొంత సేపటి తర్వాత అందరిని కలియ చూస్తూ మాట్లాడండి. ఇది ఎవరికీ వారు తమకే చెపుతున్నారు అనుకునేలా చేస్తుంది. టైమర్ వైపు అప్పుడప్పుడు చూడండి. ఒక వేళ ఎరుపు కార్డ్ కనబడితే ప్రసంగాన్ని నెమ్మదిగా ముగింపుకు తీసుకురండి.ప్రసంగించేటపుడు మీ బాడీ లాంగ్వేజ్, చేతులు ఊగడం లాంటి వాటి గురించి పట్టించుకోకండి. వాటి గురించి తర్వాత ఆలోచించ వచ్చు, మీరు గుర్తుంచుకున్న ముగింపుతో ప్రసంగం పూర్తి చేయండి.

పైన నేర్చుకున్న విధంగా అభ్యాసకులు మొదటి ప్రసంగం(ఐస్ బ్రేకర్) ఇచ్చేలా గైడ్ టీచర్ ప్రోత్సహించాలి.

**మూల్యాంకనం : -** ప్రసంగం పూర్తయిన తరువాత వక్తను అభినందించాలి వారు బాగా చేసిన వాటి గురించి , ఇంకా మెరుగు పరచుకోవలసిన వాటి గురించి వారినే స్వీయవిశ్లేషణ చేసుకోమనండి. వీలైతే రాసుకోమనండి. ఇది తర్వాత యిచ్చే ప్రసంగాలకు ఉపకరిస్తుంది. ప్రసంగాన్ని మూల్యాంకనం చేయడం ద్వారా గైడ్ టీచర్ కూడా కొన్ని నేర్చుకొంటారు. వినడం, క్లుప్తంగా ఆలోచించడం, విశ్లేషించడం, ప్రోత్సహించడం, ఫీడ్ బ్యాక్ లాంటి వాటిలో నైపుణ్యం వస్తుంది. మూల్యాంకనం చేయడమంటే వక్తను నిరుత్సాహపరచడం గాదు, భవిష్యత్తులో గొప్ప వక్తగా, తద్వారా లీడర్గా చేయడం అనేది గుర్తుంచుకోవాలి.

**అభ్యాసకులు తెలుసుకోవలసినవి:** మీ మొదటి ప్రసంగంలో మీ గురించి మీరు పరిచయం చేసుకున్నారు. అందులో మీ తోటివారికి మీ అభిరుచులు, నేపధ్యం, ఆసక్తులు, ఆశయాలను తెలియచేసారు. ఆ క్రమంలో మొదటి ప్రసంగం యివ్వడానికి చాలా అభ్యాసం చేసి వుంటారు. ప్రేక్షకుల వైపు సూటిగా చూస్తూ చెప్పడం, అవసరమయిన మేరకు గుర్తుంచుకోవాల్సిన పాయింట్లను రాసుకున్న సంక్షిప్త నోట్సును కూడా ఉపయోగించి ఉంటారు.

**మొదటి పాఠం లక్ష్యాలు** :

- ప్రేక్షకుల ముందు మాట్లాడడం ఆరంభించడం
- అప్పటికే మీలో ఉన్న ప్రసంగ నైపుణ్యాలను గుర్తించడం మరింత మెరుగు పరచుకోవడం
- సమయాన్ని పాటించడం, టైమ్ కీపర్ ను గమనించడం

**అభ్యాసకుని చెక్ లిస్ట్;**

- మీ టీచర్ తో ప్రసంగం గురించి పునర్విమర్శ చేసుకోండి
- ప్రసంగం యివ్వడానికి ముందు టీచర్ తో ప్రసంగంలోని ముఖ్యమైన అంశాలు చర్చించండి
- మీ ప్రసంగం గురించి మూల్యాంకనం చేయమని కోరండి. అవసరమైన సూచనలు అందులో పొందుపరచమనండి.
- మీ టీచర్ చెప్పిన వాటిని పాజిటివ్ గా తీసుకోండి తప్ప నిరుత్సాహపడవద్దు.

**ఐస్ బ్రేకర్ మూల్యాంకనం -టీచర్ కు సూచనలు:-** మీ సూచనలు వక్తను మరో ప్రసంగం యివ్వడానికి ప్రోత్సహించేలా చూడండి. ఇపుడు వారి శారీరక కదలికలకు ప్రాధాన్యత యివ్వకండి. తప్పక చెప్పాల్సిన బలహీనతలను మృదువుగా సూచిస్తూ , వారి బలాలను ఎత్తి చూపండి. కింది ప్రశ్నలకు సమాధానాలు రాసి వాటిని భద్రపరచండి.

1) ప్రసంగానికి సరిగ్గా సిద్ధమైనట్లుగా ఉందా?

2) మాట్లాడే విధానం స్పష్టంగా, వినసొంపుగా వుందా?

3) సరైన ఆరంభం, ముగింపు, ప్రసంగ అంశం ఉన్నాయా?

4) వక్తలో ఉన్న ప్రసంగానైపుణ్యానికి సంబంధించిన బలాలు ఏమిటి?

5) ప్రసంగానికి శ్రోతల ప్రతిస్పందన ఎలా ఉంది.?

6) సంక్షిప్త నోట్స్ ఉపయోగించారా? వ్యాఖ్యానించండి

7) ప్రసంగం ఇంకా బావుండడానికి వక్త ఏం చేయాలి?

8) మొత్తం మీద ప్రసంగం పై మీ అభిప్రాయం ఏమిటి? మీకు నచ్చిన అంశాలేమిటి?

## 5.2 :: ఉపన్యాసాన్ని క్రమపద్ధతిలో ఎలా సిద్ధం చేసుకోవాలి?
### (ప్రభావవంతమైన ప్రసంగాన్ని ఎలా ఇవ్వాలి?)

మీరు ఇప్పటికే మొదటి ప్రసంగాన్ని సంతృప్తికరంగా ఇవ్వగలిగారు. ఒక ప్రభావవంతమైన ప్రసంగాన్ని ఎలా ఇవ్వాలనే దాని గురించి ఇప్పుడు చూద్దాం. ఒక వ్యక్తిగా మీ ఆలోచనలు, అభిప్రాయాల గురించి చెప్పడం, తగిన చర్యలు తీసుకోనగలిగేట్లు తోటివారిని మెప్పించడం అవసరం. మీ ఆలోచనలు, అభిప్రాయాలను ఒక తార్కిక క్రమంలో, సకారణంగా వెలిబుచ్చగలిగితే ప్రేక్షకులు అనుకూలంగా స్పందిస్తారు. సరైన పద్ధతిలో ఇచ్చే ప్రసంగాల వలన ప్రేక్షకులు...

- వక్త చెప్పదలచుకున్న అంశాన్ని సులభంగా అర్థం చేసుకుంటారు.
- వక్త చెప్పిన అంశాలను బాగా గుర్తుంచుకోగలుగుతారు
- వక్త వెలిబుచ్చిన అభిప్రాయాల పట్ల విశ్వాసం కలుగుతుంది
- ఒక తార్కిక క్రమంలో మొదట నుండి చివరి వరకు ఇచ్చిన ప్రసంగ అంశాలను అవగాహనా చేసుకొని అభినందిస్తారు.

ఒక క్రమపద్ధతిలో ప్రసంగం తయారు చేసుకోవడం వక్తకు కూడా చాల సహాయపడుతుంది. అది సోపానయుతంగా ఉంటే ప్రసంగంలో అంశాలు మరిచి పోకుండా స్పష్టంగా సూటిగా వెలిబుచ్చగలుగుతాడు. అంతేకాక ఆ ప్రసంగం ఆద్యంతం ఆసక్తికరంగానూ, ప్రభావవంతంగాను ఉంటుంది.

**ప్రసంగానికి అంశం ఎంచుకోవడం**

ప్రసంగం ఇవ్వడానికి మీరు మొదట చేయవలసిన పని, దేనిగురించి మాట్లాడదలచుకున్నారో దాన్ని ప్రసంగ అంశంగా నిర్ణయించుకోవడం. మాట్లాడవలసిన, అభిప్రాయం వెలిబుచ్చాల్సిన అంశాలు చాలా ఉంటాయి. వాటినుండి ప్రసంగ

అంశాన్ని ఎంచుకోవడాన్ని అనుభవంలేని వక్తలు కష్టమైనదిగా భావిస్తారు. తమకూ సమావేశంలోని వారికీ అవసరమైన, ఉపయుక్తమైన దాన్ని ఎంచుకోవడం అనేది వక్తలకు మొదటి సవాలు. అభ్యాసకులుగా మీరు ప్రసంగాంశాలుగా ప్రత్యేకమైన నైపుణ్యం, దీర్ఘకాల పరిశోధన అవసరం లేని వాటిని ఎంచుకుంటే సులభంగా ఉంటుంది. ఉదాహరణకు......

- ✔ ఇటీవలి కాలంలో మిత్రులు, ఉపాధ్యాయులు, బంధువులతో చర్చించిన ఆసక్తికరమైన మరియు ఆవశ్యమైన అంశాలు (లేదా) వారి దృష్టిని ఆకర్షించిన వార్త పత్రికలు, మేగజైన్ లలోని ఆర్టికల్స్ గురించి.
- ✔ యువతకు బాగా పట్టున్న అంశాల గురించి : కంప్యూటర్స్, రాజకీయాలు, రచనలు, క్రీడలు, సైన్సు, రియల్ ఎస్టేట్ వంటివి
- ✔ రోజు వారీ అనుభవాలు: షాపింగ్, ప్రయాణాలు, కుటుంబ అనుబంధాలు వంటివి

వీటిలో ప్రసంగానికి తగిన అంశాలు బోలెడన్ని దొరుకుతాయి యువత అనుభవం కలిగిన వక్తలుగా మారిన తర్వాత తమలో ఆలోచనలు రేకేత్తించే ఏ సంఘటన గురించయినా ప్రసంగించగలుగుతారు. ఎప్పటికప్పుడు తట్టిన ప్రసంగ అంశాలను, వాటిపై అభిప్రాయాలూ, ఆలోచనలను ఒక కాగితంపై పెట్టండి. ఫైల్ చేయండి. వాటిని అవసరమైన సమయాలలో సందర్భానుసారంగా ఉపయోగించుకోవచ్చు. ఈ పుస్తక చివర ఉన్న అనుబంధంలో ప్రసంగంశాలను ఎంచుకోవడం గురించి మరి కొన్ని విషయాలు తెలుసుకోవచ్చు. గుర్తుపెట్టుకోండి!! ప్రసంగించబోయే అంశం మరీ విస్తృతమైనది కాకూడదు. ఉదాహరణకు క్రీడలు అనే అంశం తీసుకొంటే ఇది చాల విస్తృతమైనది, ఎంత మాట్లాడినా మిగిలే ఉంటుంది. అలా కాకుండా దీని పరిధిని కుదించండి. పిల్లల ఆటలు, ఏదో ఒక ఆటలో ప్రత్యేకమైన నైపుణ్యం, ఒక అట గురించి,...... ఇలా. అలాగే తక్కువ కాలవ్యవధిలో ఇచ్చే ఈ ప్రసంగం సందర్భానుసారంగా ఉండాలి. ఒకసారి అంశం ఎంచుకున్నాక వక్త తను చెప్పదలచుకున్న అంశం పరిధిని తయారు చేసుకోవాలి. అది చర్చను రేకెత్తించేలా ఉండాలా? ఆహ్లాదకరంగా, అలరించే విధంగా ఉండాలా? అనేదాన్ని నిర్ణయించుకోవాలి.

**ప్రసంగం అవుట్ లైన్ తయారు చేసుకోవడం : –** ప్రసంగానికి అత్యద్భుతమైన పద్ధతి అంటూ ఏమీలేదు, కానీ మనం ఎంచుకున్న అంశం దాని లక్ష్యంను బట్టి చెప్పదలచుకున్న అభిప్రాయాలను ఒక తార్కిక క్రమంలో సంగ్రహంగా సిద్ధం చేసుకోవాలి. కింది పద్ధతులు గమనించండి.

**కాలక్రమానుగుణం :** - ఒక పట్టణంలో జరపబోయే ఉత్సవాల గురించి మాట్లాడాలనుకోండి, అది మొదలైన సందర్భం, సంవత్సరాల వారీగా కొనసాగిన వైనం, ప్రస్తుత పరిస్థితి .... ఇత్యాది క్రమంలో ప్రసంగం ఉంటే బాగుంటుంది .

**ప్రాదేశికాత్మకం**:- ఒక పూల తోటను పెంచే ప్రణాళిక చూద్దాం. అలాంటప్పుడు తక్కువ ఎత్తులో పూలు పూసే మొక్కలు తోట మొదట్లో, తరువాత క్రమంగా ఎత్తు పెరుగుతూ పులు పూసే మొక్కలు, ఎక్కువ ఎత్తుండే మొక్కలు తోట వెనుక భాగంలో వేస్తాం. అలాగే మన ప్రసంగం కూడా నియమిత దిశలో కొనసాగాలి .

**కారణాత్మకం:-** ఈ విధమైన ప్రసంగం కార్యకారణ సంబంధాలను ప్రతిబింబిస్తుంది. ఎక్కువ సార్లు మెదట ప్రభావాన్ని చర్చించి, తరువాత కారణం గురించి మాట్లాడతారు. ఉదాహరణకు తుపానుల గురించి ప్రసంగించేటపుడు మొదట తుఫానుల వలన జరిగే లాభనష్టాలను చర్చించి తరువాత తుఫానుకు కారణాలను విశ్లేషిస్తారు.

**తులనాత్మకం :-** రెండు ప్రతిపాదనలు లేదా ప్రణాళికలను పోల్చే సందర్భం లో ఈ విధమైన ప్రసంగం ఉపయోగపడుతుంది. ఒకటి మరోదానికంటే ఏ విధంగా మెరుగో చర్చిస్తారు.

**విషయాత్మకం :-** ఒక ప్రధాన అంశాన్ని కొన్ని ఉప అంశాలుగా విభజించి వాటి ఆధారంగా ప్రసంగిస్తారు. ఉదాహరణకు రేడియోలో ప్రసారమయ్యే కార్యక్రమాల గురించి ప్రసంగం వచ్చినపుడు ఈ ప్రసారిత కార్యక్రమాలను సంగీతం, వార్తలు మరియు చర్చా సంబంధిత కార్యక్రమాలుగా విభజించుకొని మాట్లాడవచ్చు.

**పరిష్కారాత్మకం:-** ఒక సమస్యను ప్రస్తావించి దానికి పరిష్కారాన్ని సూచించే పద్ధతి. సమావేశంలోని సభ్యులను ఆ పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేట్లు ప్రోత్సహించేలా ప్రసంగం సాగాలి. ఉదాహరణకు జలకాలుష్యం గురించి ప్రసంగిచేటపుడు, జల కాలుష్యానికి కారణాలు, వాటిని నిరోధించే విధానాలు, చర్యలు గురించి ప్రస్తావిస్తూ ప్రసంగించవచ్చు.

**ప్రసంగం ఆరంభించే విధానం మెరుగు పరచుకోవడం : -** మొదటి పాఠంలో ప్రతి ప్రసంగానికి అరంభం, ప్రసంగ అంశం మరియు ముగింపు ఉండాలని నేర్చుకున్నారు కదా. ప్రసంగ ఆరంభం ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించే విధంగా ఉండాలి. అలాగే ప్రసంగ యొక్క లక్ష్యాన్ని తెలియచేయాలి. ప్రసంగ ఆరంభం బాగుండాలంటే అందులో మంచిప్రశ్న లేదా సవాలుగా నిలిచే స్టేట్ మెంట్ ఉండవచ్చు , లేదా..

- సందర్భోచిత కొటేషన్స్, కథ, లేదా సంఘటన ఉండవచ్చు.
- చిత్రం లేదా వస్తువును ప్రదర్శిస్తూ ఆరంభించవచ్చు.
- సభికుల దృష్టిని ఆకర్షించే జనరల్ స్టేట్ మెంట్ తో మొదలు పెట్టవచ్చు.

కింది విధంగా ఆరంభం ఉంటే ప్రసంగం బలహీనంగా ఉంటుంది

- క్షమాపణ తో
- ప్రసంగ అంశానికి సంబంధించింది కాని కథ, లేదా జోక్ తో
- ఎక్కువ సేపు సాగే, లేదా అతి నెమ్మదిగా సాగే కథ తో
- అతి సాధారణ ప్రశ్న , అసక్తిలేని ప్రశ్నతో

**ప్రసంగ అంశం : -** ఈ భాగంలో ప్రసంగం యొక్క మొత్తం సారాంశం ఉంటుంది. అయితే కాలవ్యవధిని, ప్రేక్షకుల స్థాయిని బట్టి వారు గుర్తుంచుకోగలిగినన్ని అంశాలతో ప్రసంగం ఉండాలి. ఎక్కువ మంది శోతలు మూడు నుండి ఐదు ప్రధాన విషయాలు మాత్రమే గుర్తుంచుకోగలుగుతారు. 4 నుంచి 6 ని,,ల ప్రసంగం లో మూడుముఖ్యమైన అంశాలు లేదా అభిప్రాయాలు సరి పోతాయి. మనం ఏం చెప్పదలుచుకున్నమో వాటిని అన్నింటిని చిన్న చిన్న అంశాలుగా క్లుప్తంగా రాసుకుంటే బావుంటుంది. వాటిలో నుండి అతి ముఖ్యమైన మూడింటిని తీసుకొని ప్రసంగించాలి. ఉదాహరణకు పండ్లు కూరగాయలు ఆహారంగా తీసుకొనడం గురించిన ప్రసంగానికి

- పండ్లు కూరగాయలు నాకు కావలసిన పోషకాలు అందిస్తాయి
- అవి తీసుకోవడం వలన ఆరోగ్యంగా హుషారుగా ఉండగలం
- ప్రమాదకరమైన గుండె జబ్బులు కాన్సర్ వంటి బారినుండి దూరంగా ఉండగలము అనే ముఖ్యమైన అంశాలు తీసుకొని ప్రసంగం డెవలప్ చేసుకోవాలి. వాటిని విపులీకరించే క్రమంలో ప్రతి అంశం నుండి మరికొన్ని పాయింట్లు తయారుచేసుకోవాలి. ఆ పాయింట్లు చెప్పబోయే అంశాన్ని స్పష్టీకరించేలా, మన అభిప్రాయాన్ని సమర్ధించేలా ఉండి, శ్రోతలకు గుర్తుంచుకోగలిగేలా ఆసక్తికరంగా ఉండాలి. ఉదాహరణకు పైన చెప్పుకున్న మూడు అంశాలలో మొదటి దానికి “పండ్లు కూరగాయల ద్వారా కార్బోహైడ్రేట్స్, ప్రోటీన్లు, కొవ్వులు వంటి శక్తినిచ్చే లేదా కణ తయారీకి ఉపయోగపడే పోషకాలు లభిస్తాయి” అనేది సపోర్టింగ్ పాయింట్ అవుతుంది. ఇలా సపోర్టింగ్ పాయింట్సు, గణాంకాలు, విషయనిపుణుల (subject experts) అభిప్రాయాలు, ఉదాహరణలు, సంఘటనలు, చార్టులు , చిత్రాలు, నమూనాల వంటి సామాగ్రి, రుజువు చేయబడిన వాస్తవాలతో ప్రసంగం కూడి ఉంటే అది రక్తి కడుతుంది. విశ్వసనీయత కలిగి ఉంటుంది.

**ప్రసంగం ముగింపు:** ప్రసంగంలో అప్పటి వరకు చెప్పిన అంశాలను సంక్షిప్తంగా, సూటిగా , ప్రేక్షకులకు మరొక్కసారి గుర్తుకు తెచ్చుకునేలా ముగింపు ఉండాలి. ప్రేక్షకులు అవసరమైన కార్యాచరణకు ఉన్ముఖులయ్యేలా, ఉత్తేజితం చెందేలా ముగింపు ఉండాలి. ఆలోచన రేకెత్తించి, కార్యాచరణకు పురికొల్పే సవాలు లేదా ప్రశ్న, కొటేషన్ వంటివాటితో కూడా ముగింపు ఉండవచ్చు. ఫలితంగా మరింత ఎక్కువ కాలం ప్రసంగం గుర్తుంటుంది. అప్పటి వరకు చెప్పిన దాన్ని విభేదించకుండా, ప్రేక్షకులను అయోమయం చేయకుండా వక్త బలంగా, పూర్తి నమ్మకంతో ముగింపును చెప్పాలి.

**ఒక నమూనా ప్రసంగం అవుట్ లైన్ :-**

1) **ఆరంభం** - ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాలి .
   - ప్రసంగలక్ష్యం వైపు సాగేలా ఉండాలి .
2) **ప్రసంగ అంశం** 1) ప్రధాన విషయం - సబ్ పాయింట్
   - సపోర్టింగ్ పాయింట్స్
   2) ప్రధాన విషయం - సబ్ పాయింట్
   - సపోర్టింగ్ పాయింట్స్
   3) ప్రధాన విషయం - సబ్ పాయింట్
   - సపోర్టింగ్ పాయింట్స్
3) **ముగింపు** - ప్రసంగం సంక్షిప్తంగా
   - కార్యాచరణ ప్రకటించేలా లేదా గుర్తుండేలా స్టేట్ మెంట్స్

**ప్రసంగం కొనసాగే క్రమంలో వాడే పడబంధాలపై దృష్టి (పరివర్తన పద బంధాలు ):**

ప్రసంగంలో భాగంగా ఒక విషయం నుండి మరొక విషయం లో కి మారుతున్నప్పుడు అనుసంధానంగా వాడే పరివర్తన పద బంధాలు ఆయా అభిప్రాయాలూ లేదా విషయాల మధ్య అర్ధవంతమైన సంబంధాన్ని నెలకొల్పుతాయి. అందువల్ల ప్రసంగాలను ఆలకించడం శ్రోతలకు సులభం అవుతుంది. ఈ పరివర్తన పదబంధాలు...

- ఆరంభం నుండి ప్రసంగం ముఖ్యాంశం లోకి వెళ్ళేటపుడు
- ప్రధాన విషయం నుండి సబ్ పాయింట్ లోకి వెళ్ళేటపుడు

 సబ్ పాయింట్, సపోర్టింగ్ పాయింట్స్ మధ్య
 తరువాత వచ్చే ప్రధాన విషయంలోకి దారి తీయడానికి
చివరి విషయానికి ముగింపుకి మధ్య అవసరమవుతాయి.

ఈ పద బంధాలుగా ప్రకటనలు లేదా ప్రశ్నలు కూడా ఉండవచ్చు కొన్ని పద బంధాలు చూడండి.

❖ తరువాత, చివరకు, బదులుగా, అదేసమయంలో, పరిగణనలోకి, ఫలితంగా, ఉదాహరణకు, ఇంతకంటే ముఖ్యంగా, అంతకంటే, దీనికి అదనంగా, .....పరివర్తన పదబంధాలుగా కొన్ని స్టేట్ మెంట్స్ లేదా ప్రశ్నలు కూడా ఉండవచ్చు.

**పైన నేర్చుకున్న అంశాలను దృష్టిలో ఉంచుకొని అభ్యాసకులను ప్రసంగం ఇవ్వడానికి సిద్ధం కమ్మని గైడ్ టీచర్ చెప్పాలి.**

**అభ్యాసకులు తెలుసుకోవలసినవి** : మంచి ప్రసంగానికి, ప్రసంగం సిద్ధం చేసుకోవడం చాలా అవసరం. అప్పుడే ప్రేక్షకులు ప్రసంగాన్ని సరిగ్గా అనుసరించగలుగుతారు, అవగాహన చేసుకోగలుగుతారు. మీరు చెప్పబోయే అంశాలన్నింటినీ ఒక క్రమంలో పెట్టుకోవడం, అందుకు సమయం వెచ్చించడం కూడా ముఖ్యమైనదే. ప్రసంగాన్ని సిద్ధం చేసుకోవడం పలురకాలుగా చేయవచ్చు. మీరు ఎంచుకున్న ప్రసంగ అంశానికి లక్ష్యం నిర్ణయించుకోవడం, శ్రోతల దృష్టిని ఆకర్షించే ఆరంభం, వెలిబుచ్చదలచుకున్న అభిప్రాయాలను సమర్ధించే ఆరంభం, సపోర్టింగ్ పాయింట్స్ కూర్చుకోవడం, ప్రసంగం ముఖ్యాంశాలను పునర్బలనం చెందించే విధంగా, ముగింపు ఉండడం, పరివర్తన పదబంధాలు ప్రభావవంతంగా ప్రసంగం సాఫీగా సాగేలా ఎంచుకోవడం వంటివి మంచిప్రసంగంలోని దశలు.

**రెండవ పాఠం లక్ష్యాలు:**

 ప్రేక్షకులు సులభంగా, అవగాహన చేసుకోగలిగేలా, అనుసరించ గలిగే విధంగా ప్రసంగ అంశం, అవుట్ లైన్ ఎంచుకోవడం
 ఇచ్చే సందేశం స్పష్టంగా, సూటిగా ఇచ్చేలా సపోర్టింగ్ పాయింట్స్
 ఒక ఆలోచన/ అభిప్రాయం నుండి మరోదానికి వెళ్ళేటపుడు సరైన పరివర్తన పడబంధాలు వాడటం
 బలమైన, ఆసక్తికరమైన ఆరంభం, ముగింపు తయారు చేసుకోవటం

**మీ అసైన్మెంట్:** ఒక ప్రసంగ అంశం తీసుకోండి.

 ప్రేక్షకులకు సులభంగా అర్ధంగావడానికి, అనుసరించడానికి మీ టాపిక్ కు అవుట్ లైన్ ఎంచుకోండి.
